ANDHRA BHOOMI
SECUNDERABAD, ANDHRA PRADESH

Grams: "BHOOMI"
Phones: Editorial—72127
Office—Three Lines—72126

Regd. H. 309

ఉదయం *

Largest Circulated Telugu Daily Published From The Capital

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరాశాస్త్రి

ఆంధ్రభూమి చందాలెట్లు

	స్థానిక ఏజెంటు ద్వారా	పోస్టు ద్వారా	విమానం ద్వారా
ఒక నెలకు	5-00	5-65	6-40
మూడు నెలలకు	14-88	16-90	19-00
అర్ధ సంవత్సరానికి	29-76	33-75	38-00
సంవత్సరానికి	59-52	67-00	75-50

వివరాలకు :- సర్క్యులేషన్ మేనేజర్
"ఆంధ్రభూమి" సికిందరాబాద్ (ఆం. ప్ర.)

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు
1971 ఏప్రిల్ 1 నుంచి

బ్యాలెన్స్ 249 సెం. మీ. వరకు సెం. మీ. 18		4-00
కంట్రాక్టు 250 సెం. మీ. 12 నెలలకు		3-00
కంపెనీ, బెంకు, కోర్టు నోటీసులు		5-00
కంపెనీ అత్యవసరోపన్యాసాలు సెం. మీ.		రు. 4-00
ప్యాసేజ్: బ్యాలెన్స్		రు. 30/-
కంట్రాక్టు 120 ప్యాసేజ్-12 నెలలు		రు. 25/-

(సర్‌చార్జి 10% అదనం)
వివరాలకు :- అడ్వర్‌టైజ్‌మెంట్ మేనేజర్

సంపుటి: 12 సంచిక 315 * సికిందరాబాద్ 22—8—1972 మంగళవారం * 6 పేజీలు : 16 పైసలు
(Inclusive of Excise Duty)

పట్టణ ఆస్తుల పరిమితిబిల్లు వచ్చేసమావేశంలో ప్రతిపాదించే అవకాశం

ప్రధానిఇందిరతో పి.వి. సమావేశం

న్యూఢిల్లీ, ఆగస్టు 21 (యు ఎన్ ఐ)

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు నేడు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీనికలవనున్నారు రాష్ట్రంలో అనావృష్టి ప్రాంతాలలో సహాయ కార్యక్రమాలకు కేంద్రం నుండి ఆర్థిక సహాయం విషయమై ఆయన విజ్ఞప్తి చేసినట్టు తెలుస్తున్నది శ్రీ నరసింహారావు రక్షణ మంత్రి శ్రీ జగజీవనరామ్‌ను కూడా కలుసుకున్నారు

వాంఛూకమిటి నివేదిక పార్లమెంటు సభ్యులకు అందచేయాలని వాదన

రాజ్యసభలో భూపేశ్‌గుప్తకు ప్రతిపక్షాల మద్దతు

న్యూఢిల్లీ ఆగస్టు 21 (పి టి ఐ)

వాంఛూకమిటి తాత్కాలిక నివేదికను ప్రభుత్వం పార్లమెంటు సభ్యులకు అందచేయాలని కమ్యూనిస్టు నాయకుడు భూపేశ్‌గుప్త నేడు రాజ్యసభలో చెసిన ప్రతిపాదనను ప్రతిపక్ష కాంగ్రెస్ జనసంఘం సభ్యులు బలపరచారు –

ఈ నివేదికలోని కొన్ని సిఫారసులను లోక్‌సభ అప్పుడే శాసన రూపంగా ఆమోదించినప్పటికీ నివేదికను సర్క్యులేట్ చేయటం ప్రజా ప్రయోజనాలకు భంగకరమని ఆర్థిక శాఖ సహాయ మంత్రి శ్రీ ఆర్. గణేశ్ తెలిపారు

ఒక కమిటీ సిఫారసుల ఆధారంగా ప్రభుత్వం శాసనాలు చేస్తున్నప్పుడు ఆ నివేదికను పార్లమెంటు కు అందచేయడం అవసరమని భూపేశ్‌గుప్త ఆరోపించారు

వాంఛూకమిటి తాత్కాలిక నివేదికను సర్క్యులేట్ చేయడం ప్రజా ప్రయోజనాలకు భంగకరమని ప్రభుత్వం అనడం సరికాదని జాయింట్ మహావీర్ (జనసంఘం) అన్నారు.

కాశ్మీర్‌లో అధీనపాత శ్రేణి గుర్తుల నిర్ణయం

ఉభయదేశాల సేనానుల అంగీకారం

లాహోర్, ఆగస్టు 21 (పి టి ఐ)

గత డిసెంబర్ యుద్ధంలో ఆక్రమించిన భూభాగాలనుండి ఉభయ దేశాల సైన్యాలను ఉపసంహరించడానికి తీసుకోనుబోతున్న చర్యలపై భారత పాకిస్తాన్ జనరల్‌లు నేడు చర్చలు జరిపారు. ఈ చర్చలు సరిహద్దులో పాకిస్తాన్ పై పుగుం వాయిబెక్ పాయింట్‌వద్ద పాకిస్తాన్ లెఫ్టినెంట్ జనరల్ అబ్దుల్ హామీద్ ఖాన్ భారత లెఫ్టినెంట్ జనరల్ పి ఎస్ భగత్‌మధ్య జరిగాయి

పీరు ఇద్దరు ఈనెల 12వ తేదీన సరిహద్దులో భారతదేశం పై భాగల కమిటీగోడ్ పోస్టువద్ద తొలి విడత చర్చలు జరిపారు.

పాకిస్తాన్ భూభాగంలో ప్రవేశించగానే లెఫ్టినెంట్ జనరల్ భగత్‌కు జనరల్ అబ్దుల్ హామీద్‌ఖాన్ స్వాగతం పలికారు

నిమా ఒప్పందాన్ని అనుసరించి వాకిషన్ అంగీకరించిన ప్రకారమే అదేన సైన్యాంతర్శేణి నిర్ణయం మేరకు గురుతులు పెట్టడం జరిగినదని ఈ సమావేశంలో అంగీకరించారు బమ్మూ కాశ్మీర్‌లో అదేన శ్రేణిని నిర్ణయించుటకు గురుతు పెట్టిన తర్వాత

ఉభయ కొరియాల ఏకీకరణ కృషిపై భారత ప్రభుత్వ హర్షం

న్యూఢిల్లీ ఆగస్టు 21 (యు ఎన్ ఐ)

కొంతకాలంగా ఉధృతం కొరియాల ఏకీకరణకు దారి మధ్యగల పి పి దాల స్థితులు [illegible] కృషిపై భారత ప్రభుత్వం హర్షం వ్యక్తం చేసినది

ఉత్తర కొరియా ప్రధానాధికారి కిమ్ ఇల్ సుంగ్ దక్షిణ కొరియా నాయకులతో మాట్లాడి స్వతంత్ర ఏకీకరణ సూత్రాలపై ఒప్పందం కుదిర్చి ఏకీకరణ ప్రక్రియ ప్రారంభించడం పట్ల ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ తమ హర్షం వ్యక్తం చేసారు

ఈ ఒప్పందం ప్రకారం ఉత్తర దక్షిణ కొరియాల మధ్య సరిహద్దులు తొలగించి ఏకీకరణ ప్రక్రియ సాగుతుంది

మధ్యకాలంలో జరిగే ఆస్తుల అన్యాక్రాంతం చెల్లకుండా నిబంధన

నగదు మొత్తాలపై ఆంక్షలకు, పెద్దనోట్ల రద్దుకు యోచించడంలేదని చవాన్ వెల్లడి

న్యూఢిల్లీ, ఆగస్టు 21 (పి.టి ఐ)

పార్లమెంటు వచ్చే సమావేశంలో ప్రభుత్వం ప్రతిపాదించనున్న పట్టణ ఆస్తుల గరిష్ఠ పరిమితి బిల్లు వెనుక తేదీనుండి అమలులోకి వచ్చేట్టు తగు నిబంధనలను చేర్చే అవకాశం ఉన్నది ఈ బిలు శాసన రూపం దాల్చే మధ్యకాలంలో జరిగే ఆస్తుల మార్పిడులను చెల్లకుండా చేయడానికి ప్రభుత్వం ఈ చర్యను తీసుకోనున్నది.

నేడు లోక్‌సభలో పనులు, గృహనిర్మాణ శాఖ సహాయ మంత్రి ప్రొఫెసర్ డి పి చటోపాధ్యాయ ఒక అనుబంధ ప్రశ్నకు సమాధానమిస్తూ పైసమాచారాన్ని తెలిపారు

పట్టణ ఆస్తులపై గరిష్ఠ పరిమితిని విధించే సమస్యను పరిశీలించిన నిపుణుల బృందం ఈ అంశాన్ని కూడా చర్చించినదని రాష్ట్రప్రభుత్వాలకుకూడా ఈఅంశాన్ని పరిశీలించాయని చటోపాధ్యాయ అన్నారు

ఈ నిపుణుల బృందం సిఫారసులను కేంద్ర మంత్రిమండలి ఉపసంఘం, ప్రణాళికా సంఘం ఈ నెలాఖరులోగా వివరంగా పరిశీలించగలవని శ్రీ చటోపాధ్యాయ సూచించారు

తొలుత సమన్వయ గృహవసతి ఆరోగ్యశాఖల మంత్రి కమలాశంకర్ దీక్షిత్ మూల ప్రశ్నకు సమాధానమిస్తూ మంత్రివర్గ ఉపసంఘం ప్రణాళికాసంఘం నిపుణులబృందం అందజేసిన నివేదికను పరిశీలించడాన్ని పూర్తిచేసిన తర్వాత నిపుణుల బృందం సిఫారసులను ప్రభుత్వం పార్లమెంటుకు గలదని సిఫారసులు ప్రాతపదికగా ముసాయిదా బిల్లును సిద్ధంచయగలదని తెలిపారు.

భూకమతాలు, పట్టణ ప్రాంతాలలోని భవనాలపై మాత్రమే ప్రభుత్వం గరిష్ఠ పరిమితిని విధించదలుస్తున్నట్టు ఎన్ ఎన్. మిశ్రా వేసిన ప్రశ్నకు మంత్రి సమాధానమిచ్చారు

మూడులక్షల రూపాయల విలువ మేరకు పట్టణ ఆస్తుల గరిష్ఠ పరిమితిని మధ్యప్రదేశ్ ప్రభుత్వం విధించినదని కేంద్రం కూడా మధ్యప్రదేశ్‌ను ఉదాహరణగా స్వీకరించగలదా అని ఒక సభ్యుడు ప్రశ్నించగా లేదని కమలాశంకర్ దీక్షిత్ తెలిపారు

ఎన్నికల వాగ్దానాలు చేర్చడంలో జాప్యం జరుగుతోందని మంత్రి సిద్దికుహామీ ఇచ్చారు

పట్టణ ఆస్తులకు సంబంధించి కేంద్రం మరిఒక వివరణ

క్రమంగా ఎగుమతి వ్యాపారం జాతీయకరణ

మంత్రి ఎల్ ఎన్. మిశ్రా వివరణ

న్యూఢిల్లీ ఆగస్టు 21 (యు ఎన్ ఐ)

ఎగుమతి వ్యాపారాన్ని నూటికినూరు పాళ్లు మున్ముందు ప్రభుత్వపరంగా నిర్వహించే రోజులు రాగలవని అప్పటివరకు ఎగుమతి వ్యాపారంలో పబ్లిరంగ సంస్థలు ఉండటం తప్పనిసరి అని విదేశ వాణిజ్య మంత్రి ఎల్.ఎన్ మిశ్రా నేడుపార్లమెంటులో తెలిపారు

ఫ్రాన్సు నుండిసోవియెట్ దౌత్య ప్రతినిధుల బహిష్కరణ

పారిస్ ఆగస్టు 21 (యు ఎన్ ఐ)

గుర్తుతెలియని కార్యకలాపాలు కొనసాగిస్తున్నారనే ఆరోపణపై ఈ విషయంలో ఫ్రెంచి ప్రభుత్వం పలువురు సోవియెట్ దౌత్య ప్రతినిధులను తమ దేశంనుండి వెడలి గొట్టనుంది

నలగని నూలు చొక్కాలు

అహమదాబాద్, ఆగస్టు 21 (పి టి ఐ)

ధరించి నపుడు నలిగిపోకుండాను, ఉతికినపుడు ముడతలు పడకుండాను ఉండే నూలు చొక్కాలు త్వరలోనే మార్కెట్‌లోకి రాబోతున్నాయి వీటిని ఇస్త్రీచెయవలసిన అవసరం ఉండదు

ఈ నూలు చొక్కాలు నైలాన్, టెరిలిన్ బట్టలకంటె చాల చౌకధరకు లభిస్తాయి

మామూలు నూలు చొక్కాలవలె కాక ఈ కొత్తరకం నూలు చొక్కాలను ఎన్నిసార్లయినా ఉతికి ఇస్త్రీ లేకుండా ధరించవచ్చు

ఈ కొత్తరకం నూలును రూపొందించిన అహమదాబాద్ జవుళి పరిశ్రమ పరిశోధనా సంస్థ దానికి సంబంధించిన సాంకేతిక పరిజ్ఞానాన్ని త్వరలోనే ఐదు జవుళి మిల్లులకు అందజేయబోతున్నది

ముడతలుపడే నూలు చొక్కాలతో పోలిస్తే పోయిన బారికి,50నుండి 100 రూపాయలవరకు ఖర్చు చేసి టెర్లిన్ చొక్కాలు కొనలేనివారికి ఇది చాలా సంతోషాన్ని కల్గించవచ్చు.

ఈ కొత్తరకం నూలు చొక్కాల ధర మామూలు నూలు చొక్కాల ధరకంటె స్వల్పంగా మాత్రమే ఎక్కువ ఉంటుందని పరిశోధనా సంస్థ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ ఎస్ ఎన్. త్రివేది పత్రికా విలేకరులకు చెప్పారు

తాను ధరించిన ఇటువంటి చొక్కాను ఆయన చూపించారు దానిని తాను 25 సార్లవరకు ఉతికానని, ఏనాడు ఇస్త్రీకి పంపలేదని అయినా అది కొత్త చొక్కాలా కన్పిస్తున్నదని ఆయన చెప్పారు

కొత్త నూలుతో తయారుచేసిన సుమారు 200స్కార్ఫ్‌లను,150మామూలు చొక్కాలను పరిశోధనా సంస్థ అనేకమందిచేత ధరింపజేసి చూసింది

ఈ చొక్కాలు ఎక్కడ పాతబడినట్టు కన్పించలేదు మోతీపద్ద మినహాయిస్తే ఇవిఎక్కడా ముడతలుపడలేదు

ప్రకాశం శత జయంతి ఉత్సవాలకు రేపు రాష్ట్రపతి ప్రారంభోత్సవం

హైదరాబాద్, ఆగస్టు 21 (పి టి ఐ)

ఈనెల 23వ తేదీ బుధవారంనాడు రాష్ట్రపతి వి వి గిరి ఇక్కడ రవీంద్రభారతిలో స్వర్గీయ ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు శతజయంతి ఉత్సవాలకు ప్రారంభోత్సవం చేసారు

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ పి వి నరసింహారావు ఈ ఉత్సవాలకి అధ్యక్షత వహిస్తారు

ఈఉత్సవ దినం రాష్ట్రమంతటా సెలవు దినంగా ప్రకటించారు

రాష్ట్ర గవర్నర్ శ్రీ కుముదాబాయి దేవాయి అదేరోజున జూబిలీహిల్లో ముఖ్యమంత్రి అధ్యక్షతనజరగే "ప్రకాశం జీవిత విశేషాలు" పదర్శనకు వారంరోజుల పాటు చేసారు ఉత్సవాలు ప్రకాశం శతజయంతి ఉత్సవాల కమిటి సమావేశం జరుగుతుంది

ప్రకాశం పంతులు శతజయంతి ఉత్సవాల సందర్భంగా ఆరోజున రాష్ట్ర రాజధానిలోనూ జిల్లా తాలూకా కేంద్రాలలోనూ వివిధ సంస్థల ఆధ్వర్యంలో ఉత్సవాలు జరుగుతాయి

రాష్ట్ర కాంగ్రెస్ కమిటి, జిల్లా కాంగ్రెస్ కమిటీలు ప్రకాశంపంతులు రాష్ట్రానికి, దేశానికి చేసిన సేవను ప్రజలకు తెలియజేయటానికి విస్తారంగా సభలు నిర్వహిస్తారు సమకాలీన వక్తలు ఉపన్యాసాలను ఈ సభలలో ఏర్పాటుచేశారు

నగరంలో పాల కొరత మరికొంత కాలం కొనసాగింపు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ ఆగస్టు 21

తెలంగాణా ప్రాంతంలోను, ఆంధ్ర ప్రాంతంలోను పాలు పూర్వంవలె లభ్యమానందువల్ల నగరంలో పాలకొరత ఇంకా కొన్నాళ్ళవరకు కొనసాగుతుందని పాల కమీషనర్ దొరై ఏ సూర్యప్రకాశరావు నేడు ఆంధ్రభూమి విలేకరికి చెప్పారు.

నగరంలో ప్రతిరోజు 90వేల లీటర్ల పాలు విక్రయానికి కావలసి ఉండగా తక్కువగా తెలంగాణా ప్రాంతంలో 18వేల లీటర్లు విజయవాడనుండి 28వేల లీటర్లు మొత్తం సేకరణలో లభ్యమవుతున్నవని ఆయన చెప్పారు.

చాలామంది వాడకందార్లు విజయవాడ పాలకేంద్రంలో తయారైన పాలపొడిని వినియోగిస్తున్నట్టు ఆయన చెప్పారు

గత సంవత్సరం ఇదేనెలలో తెలంగాణా ప్రాంతంలోని 8వేల లీటర్ల పాలు లభించాయని రాష్ట్రంలో తీవ్ర కరువుపరిస్థితుల దృష్ట్యా పాలసేకరణ దుర్లభమవుతున్నదని ఆయన అన్నారు

ఈదృష్ట్యా మూడున్నరలక్షల వామాజిక పాలు వినియోగదారులకు అవుతున్నవనీ, కొబిరోజులలో పరిస్థితులు మెరుగుకలగకపోతే పరిస్థితులు మెరుగుపడే వరకు 6 లక్షల వామాజిక పాలు సరఫరా చేయగలమని ఆయన అన్నారు

కలీపాలు లభిస్తున్నాయని వాడకందార్లనుండి వస్తున్న విజ్ఞప్తులను గురించి ప్రస్తావిస్తూ 20 మంది కల్తీవర్తకులను నిర్బంధించినట్టు శ్రీ సూర్యప్రకాశరావు చెప్పారు.

రాజభరణాల పరిహారంపై పన్ను మినహాయింపు బిల్లు

న్యూఢిల్లీ, ఆగస్టు 21 (యు ఎన్ ఐ)

రాజభరణాలకు బదులు చెల్లించే పరిహారపు ఆదాయంపన్నును రద్దుచేసే బిల్లును నేడు లోక్‌సభలో న్యాయశాఖ మంత్రి శ్రీ హెచ్ ఆర్. గోఖలే ప్రవేశపెట్టారు.

215 కోట్ల మేరకు రుణాల సేకరణకై కేంద్ర ప్రభుత్వ నిర్ణయం

న్యూఢిల్లీ, ఆగస్టు 21 (పి టి ఐ)

మొత్తం 215 కోట్ల రూపాయల మేరకు ప్రజలనుండి మూడు రుణాలను సేకరించదలచినట్టు కేంద్రప్రభుత్వం నేడు ప్రకటించినది

బడ్జెట్ అంచనాలకన్నా అదనంగా 108 కోట్ల రూపాయలు సేకరించడానికై కేంద్ర ప్రభుత్వం ఈ రెండవ దఫా రుణ సేకరణకు నిర్ణయించినది

ఆర్థికమంత్రి శ్రీ వై. బి చవాన్ ఈ రుణాల సేకరణగూర్చి లోక్‌సభలో ప్రకటించారు అనావృష్టి పరిస్థితుల వల్ల రాష్ట్రాలకు ఇతోధికంగా సహాయం చేయవలసిరావడం వల్ల, వ్యవసాయోత్పత్తులను పెంచడానికి సాంప్రదాయక అమలు చేయవలసి రావడం ఈ అదనపు మొత్తాల సేకరణ అవసరమైనదని ఆర్థికమంత్రి వివరించారు

విభిన్న రాష్ట్రాల ప్రభుత్వాలు కలసి సుమారు 132 కోట్ల రూపాయల వరకు సేకరించవలసినట్టు కూడా ఆయన ప్రకటించారు రాష్ట్ర విద్యుచ్ఛక్తిబోర్డులు 83 కోట్ల రూపాయలదాకా రుణాల సేకరణకు ప్రకటనలు జారీచేసాయి

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యుచ్ఛక్తి బోర్డులు కలసి మొత్తం 538 కోట్ల రూపాయల మేరకు రుణాల సేకరణకు ప్రకటనలు చేస్తాయి

కేంద్రరుణాలకు చందాలను సెప్టెంబరు 15వ తేదీనుండి 18వ తేదీవరకు సేకరిస్తారు.

ధాన్యం దోపిడీ కేసులో 178 మంది అరెస్టు

విజయవాడ, ఆగస్టు 21 (పిటిఐ)

రాపూపవరం గ్రామంలో ధాన్యందోపిడీ సంఘటనకు కంచికచెర్లలో ఆక్రమానికి సంబంధించి మొన్నరాత్రి 26 మందిని పోలీసులు అరెస్టు చేసినట్టు తెలుస్తున్నది

ఇరిలో ఇంతవరకు అరెస్టయిన వారి సంఖ్య 178 వరకు పెరిగిందని పోలీసు వర్గాలద్వారా తెలుస్తున్నది

కృష్ణాజిల్లాలోని కంచికచెర్ల సమీపంగా రహదారిలో కారులా ఏర్పాటుగ పటిష్టం చేసారు కడుపుపాంతాల పేదలు లూటీలు చేస్తున్నట్టు వచ్చిన వార్తలను పురస్కరించుకొని ఈ జాగ్రత్త చర్యలు తీసుకున్నారు

ఎగుమతులు 20 శాతం పెరుగుదల

రాజ్యసభలో మంత్రి ఎన్.ఎల్. మిశ్రా ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 21 (పి.టి ఐ)

1972-73 సంవత్సరం మొదటి మూడు మాసాలలో భారతదేశంనుండి ఎగుమతులు గత యేడాదిలో అదే కాలంకంటే స్థూలంగ కన్న ఇరవై శాతం పెరిగాయని వేణు రాజ్యసభలో విదేశ వాణిజ్య శాఖ మంత్రి శ్రీ ఎల్ ఎన్ మిశ్రా ప్రకటించారు

శ్రీ ఓ పి త్యాగి ప్రశ్నకు మంత్రి యిచ్చిన సమాధానంలో, పాకిస్తాన్ కరెన్సీ విలువ తగ్గింపువల్ల భారతదేశ ఎగుమతి వాణిజ్యం దెబ్బతింటుందనే అనుమానానికి ఆస్కారంలేదనీ, విదేశీ మార్కెట్లలో మన స్థానం దృఢంగా ఉందని చెప్పారు. ఇటీవలి కాలంలో పాకిస్తాన్‌నుండి తీవ్రమైన పోటీ ఏర్పడినట్టు తనకు తెలియదనీ, అలా నప్పటికీ మన దేశంనుండి ఎగుమతులు పెరిగాయని శ్రీ మిశ్రా చెప్పారు.

వినుకొండ-కర్నూలు రోడ్డుపై లారీఆపి ధాన్యం దోపిడీ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ ఆగస్టు 21

నిన్న ఉదయం వినుకొండ-కర్నూలు రోడ్డుపై గుంటూరుమండి కడప జిల్లాలోని పొరుంపట్టికి వెడుతున్న ఒకలారీని ఇద్దరు దుండగులు ఆపివేసి 530 రూపాయల విలువగల ఆవార ధాన్యాలను దోపిడీచేసినట్టు వార్తలందాయి

ఆ దుండగులిద్దరూ కర్రలు గొడ్డళ్ళతో రోడ్డుపక్కగా నిలచిఉండి రోడుకు అడ్డంగా బండరాళ్ళనుపెట్టి లారీని ఆపివేశారు లారీ ఆగిపోగానే ఆ దుండగులుద్దరేవరునూ లారీ డ్రైవరునూ బయటికి లాగి కట్టివేసి లారీలోని బస్తా పేలబస్తాలనూ నెగళ్ల బస్తాలనూ కొట్టుకొచ్చి లారీలో పేర్చి తర్వాత వారిద్దరినీ వదిలివేశారు

20 కోట్ల 50 లక్షల రాష్ట్ర అభివృద్ధి రుణం

సెప్టెంబర్ 4వ తేదీనుండి స్వీకరణ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 21

18 రాష్ట్ర ప్రభుత్వాలు 194 కోట్ల 25 లక్షల మేరకు 12 సంవత్సరాల అభివృద్ధి రుణాలను ప్రకటించాయి 6 శాతం వడ్డీ చెల్లించే ఈ రుణాలను సెప్టెంబర్ 4వ తేదీ నుండి స్వీకరిస్తారు రుణం జారీ విలువ సూటికి నూరు రూపాయలు. 1984 సెప్టెంబర్ 4వ తేదీన ఈ మొత్తాలను తిరిగి చెల్లిస్తారు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 20 కోట్ల 60 లక్షల అభివృద్ధి రుణాన్ని ప్రకటించినది. 1972-73 వార్షిక పథకాలకు, పెట్టుబడుల రూపంలోని అభివృద్ధి పథకాలకు ఈ మొత్తాన్ని వినియోగిస్తారు.

వచ్చే నెల 4 వ తేదీనుండి తొమ్మిదవ తేదీవరకు రుణం మొత్తానికి చందాలు స్వీకరిస్తారు. రిజర్వు బ్యాంకు శాఖలు ఈ మొత్తాన్ని స్వీకరిస్తాయి. మొత్తం ప్రకటించిన తేదీకిముందుగానే లభిస్తే అప్పటి నుండి స్వీకరణ ఆపివేస్తారు

పది ఆరు నెలలకు వడ్డీ చెల్లిస్తారు. దానిపై ఆదాయం పన్ను వడ్డీ ఉంటుంది

కేంద్ర ప్రభుత్వంకూడా 215 కోట్ల రూపాయల రుణం ప్రకటించినది.

18 రాష్ట్ర ప్రభుత్వాలు ఈ దిగువ పేర్కొన్న మొత్తాలను స్వీకరిస్తాయి. ఆంధ్రప్రదేశ్ 20 కోట్ల 60 లక్షలు; అస్సాం 4 కోట్ల 60 లక్షలు బీహార్ 12 కోట్లు, గుజరాత్ 12 కోట్ల 60 లక్షలు హరియానా 7 కోట్ల 50 లక్షలు; హిమాచల్‌ప్రదేశ్ ఒక కోటి, కేరళ ఏడు కోట్లు మధ్యప్రదేశ్ 9 కోట్లు, మహారాష్ట్ర 19 కోట్ల 75 లక్షలు, మేఘాలయ ఒక కోటి, మణిపూర్ 14 కోట్ల 25 లక్షలు నాగాలాండ్ ఒక కోటి, ఒరిస్సా 8 కోట్ల 60 లక్షలు, పంజాబ్ 6 కోట్ల 25 లక్షలు, రాజస్థాన్ 18 కోట్ల 75 లక్షలు తమిళనాడు 20 కోట్లు, ఉత్తర ప్రదేశ్ 19 కోట్ల 75 లక్షలు, పశ్చిమబెంగాల్ 13 కోట్లు

పాల్గొంచఆడవులలో పోలీసు దళాలమధ్య కాల్పులు

ఒకని మృతి, సబ్ ఇన్‌స్పెక్టరుకు గాయాలు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ ఆగస్టు 21

ఉమ్మడి పోలీసు దళాలు వాల్పంచ అడవులలో సెంట్రల్ పోలీసు దళాలు రండింటి మధ్య గత శుక్రవారం రాత్రి కాల్పులు జరిగిన ఫలితంగా ఒకకానిస్టేబుల్ మృతిచెందాడు ఒక పోలీసు సబ్‌ఇన్‌స్పెక్టర్ గాయపడ్డాడు

ఈ రెండు పోలీసు దళాలు ఒకరికొకరు తీవ్రవాదుల దళాలని భ్రమసి ఎదురు కాల్పులు జరిపాయి

గత శుక్రవారంనాడు వెలమూరి అడవులలో తీవ్రవాదులకు పోలీసులకు మధ్య జరిగిన కాల్పులలో ఒక తీవ్రవాది మృతి చెందాడు అయితే మరికొందరుతీవ్రవాదులు గాయపడ్డారని ఈ ప్రాంతంలో పోలీసు బందోబస్తు తీవ్రం చేసారని, 30 మంది తీవ్రవాదులు ఈ ప్రాంతంలో తప్పించుకు తిరుగుతున్నట్టు సమాచారం అందిన వెంటనే పోలీసు దళాలు అడవిని గాలించాయని ఇక్కడి అధికారులకు అందిన సమాచారంవల్ల తెలిసింది

తీవ్రవాదులను గాలించడం కృష్ణానగరి చేరుకున్న పోలీసుదళాలు రండుగా చీలిపోయి వారిని వెదకడం ప్రారంభించాయి

ఇరిలో ఒకదళం అడవిలోని ఒక పొదవద్ద రాత్రి 8గంటలకుఅలసటతీర్చుకుంటూ ఉండగా ఒక గదలు తర్వాత రండవదళకు చెందిన పోలీసుదళం కూడా ఆ పొదవద్దనే విశ్రాంతి కోసం రాసాగింది

అంతకుముందే అక్కడి కాపలాఉన్న కానిస్టేబుల్ అలికిడివిని తీవ్రవాదుల మనుషులని భ్రమసి హెచ్చరికచేయడం దానితో రెండుదళాలు కాల్పులు జరుపుకున్నాయి

ఈ కాల్పులలో ఒక కానిస్టేబుల్ మృతిచెందాడు ఒక సబ్‌ఇన్‌స్పెక్టరుకు గాయాలు తగిలాయి.

బంగ్లాదేశ్ నౌకాదళ అధిపతి నూరుల్‌హక్ విశాఖ సందర్శన

విశాఖపట్నం ఆగస్టు 21 (యు ఎన్ ఐ)

బంగ్లాదేశ్ నౌకాదళాధిపతి కమాండర్ నూరుల్‌హక్ శనివారంనాడు నేటి ఉదయం యిక్కడకు వచ్చారు

భారత నౌకాదళం తూర్పు కమాండ్ బంగ్లాదేశ్ విమోచన యుద్ధంలో కీలకపాత్ర నిర్వహించిన సంగతి వాకటంకువిదితమే

తూర్పు కమాండ్ పదానాధికారి వైస్ అడ్మిరల్ లాల్ కృష్ణన్. యువర్ అడికారులు కమాండర్ నూరుల్‌హక్‌కు స్వాగతం పలికారు

తన గౌరవార్థం "ఎస్ ఎస్ ఆంబా" నౌకలో నేటి సాయంత్రం జరిగిన సమావేశానికి కమాండర్ నూరుల్‌హక్ హాజరైనారు.

నగరంలో గృహవసతి కల్పనకు మునిసిపల్ కార్పొరేషన్ పథకం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 21

హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ నిధుల తోడ్పాటుతో మూడు కోటి రూపాయల గృహ నిర్మాణ పథకాన్ని న్యూఢిల్లీ గృహ నిర్మాణ పట్టణాభివృద్ధి కార్పొరేషన్ అధికారులు ఇప్పుడు నేడు పరిశీలించి నిరసన వ్యక్తం చేశారు

ఇన్‌స్పెక్షన్ పర్యటనలో నేటి ఉదయం ఇక్కడికి వచ్చిన ఆ ఇద్దరు అధికారులు నిరాశవ్యక్తం చేశారు. హౌసింగ్ బోర్డు చేపట్టదలచిన మల్లేపల్లి గృహ నిర్మాణ పథకాన్ని వారు పరిశీలించి నిరసన వ్యక్తం చేశారు

మునిసిపల్ కార్పొరేషన్ టాంక్‌బండ్ స్థిర వ్యాపారస్థులకు అద్దెకు ఇవ్వడానికి పేదలకు గృహం నిర్మాణాన్ని మాసాబ్ ట్యాంక్‌వద్ద అద్దె కొనుగోలుపై ఇచ్చే నివాస గృహాల నిర్మాణానికి పథకాన్ని నిర్వచించినది ఈ పథకం అమలుకు గృహవసతి పట్టణాభివృద్ధి కార్పొరేషన్ అర్హత సహాయాన్ని కార్పొరేషన్ తీసుకుంటున్నది.

ఈ పథకాన్ని పరిశీలించినవారు ఆర్టీ ఆర్టీసీ, బిగవత్ చీఫ్ అకౌంట్ ఆఫీసర్, హౌసింగ్ బోర్డులో ఈ పథకాన్ని పరిశీలించారు ఈ సమావేశానికి ఇరువురి తో పాటు మునిసిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి సి ఎస్. శాస్త్రి హాజరయినారు

మునిసిపల్ కార్పొరేషన్ తలపెట్టిన ఈ గృహనిర్మాణ పథకంకాక ఈ అధికారులు హౌసింగ్ బోర్డు అమలు జరిపే ఇతర పథకాలను కూడా పరిశీలించారు.

బొంబాయి మునిసిపల్ కార్పొరేషన్ భవనం వద్ద ప్రదర్శకులపై లాఠీచార్జి

బొంబాయి, ఆగస్టు 21 (పి.టి ఐ. యు ఎన్ ఐ)

బొంబాయి మునిసిపల్ కార్పొరేషన్ నిర్మించిన బొంబాయి నగర ట్రాన్స్ పోర్టు సిబ్బందికి వేతనాల హెచ్చింపు లేనందున జెల్లింపు నకు నేడు 12 వ రోజు సమ్మెకొనసాగిస్తున్న సిబ్బందిపట్ల జరిగిన సంఘటనలో సుమారు 577 మందిని పోలీసులు అరెస్టుచేశారు

ఇదిలావుండగా బొంబాయి మునిసిపల్ కార్పొరేషన్ సమావేశం జరుగుతుండగా కార్పొరేషన్ భవనంపై రాష్ట్ర జెండా ఎగురవేయడానికి పోలీసులు అనుమతి నివ్వలేదు

భవనం సమీపంలో నిలిపివుంచిన కొన్ని కార్లు ధ్వంసమైనాయని వారలు తెలియజేశారు. బస్సులు నిలిచిపోయినకారణంగా ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి ప్రజల సౌకర్యానికై టక్కులను నడుపుతుండగా వాటిని ముందుకు సాగనీయకుండా నిలిపివేయ ప్రయత్నించిన 40 మందిని పోలీసులు నిర్బంధంలోనికి తీసుకున్నారని తెలియవచ్చింది.

బాల్థిక యూనియన్‌కూడా అత్యవసరం శ్రీ జార్జ్ ఫెర్నాండెజ్ అయి ఉన్నందున టాక్సీలుకూడా నేడు ఒకదినం సమ్మె నిర్వహించాయి

రైళ్ళలో దూర ప్రాంతాలనుండి బొంబాయిచేరుతున్న ప్రయాణీకులు తమ గమ్యస్థానాలుచేరే అవకాశంలేక చాలా ఇబ్బందులకు గురికావలసి వచ్చింది.

కార్పొరేషన్ నిర్వహిస్తున్న ప్రైవేటు న్యూస్ బస్సులు 50 శాతం హాజరైనట్టు మున్సిపల్ అధికారులు తెలియజేశారు కాని రవాణా సౌకర్యాలు లేనందువల్ల ఆ పౌర

(మిగతా పేజీలో)

పంచాంగం

మంగళవారం ఆగస్టు 22

స్వస్తిశ్రీ శోభకృత్ సంవత్సర దక్షిణాయన వర్షఋతువు భాద్రపద మాసం శుక్లపక్ష ప్రతిపదా తిథి గం. 1-58 నిం॥ వరకు. తదుపరి చతుర్థి. ఉత్తరాషాఢ రాత్రి గం 9-37 నిం॥ వరకు. తర్వాత శ్రవణం, వర్జ్యం సూర్యోదయాత్పూర్వం గం॥ 5-05 నిం॥ నుండి ఉదయం గం. 6-46 నిం॥ వరకు మరలరాత్రి గం. 1-38 నిం॥ నుండి గం 3-14 నిం॥ వరకు

దినమంతయు సర్వసాధారణముగా శుభము

ఉదయము క్రీడారంగ సంబంధ విషయములకు, పయాణములకు, ఉద్యోగ ప్రయత్నములకు, స్పెకులేషన్‌కు, వ్యాపార సంబంధ విషయములకు, గృహనవీకరణకు మార్పులకు శుభము.

మధ్యాహ్న సాయం సమయములు వ్యాపార ఒప్పందములకు, గృహములు కొనుగోలుచేయుటకు, ప్రయాణములకు, ఉద్యోగ ప్రయత్నములకు స్పెకులేషన్‌కు, బహిరంగ సభలకు శుభము

వ్యాపార రంగం:- నెంది బంగారములు యథాతథముగా నుండును మూలిగ మూలిగింపబడు, వృత్తి, జనవహార, స్టాకులు, షేర్ల ధర హెచ్చును.

ఆంధ్రభూమి

మంగళవారం, 22 ఆగస్టు 1972

శతపథి ధర్మసూత్రం

ఉత్కళ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీమతి నందినీ శతపథిగారు మొన్న నాక "ధర్మ" సూత్రాన్ని ముక్తకంఠంతో ప్రవచించారు;- నదరు "నందినీ సూత్రా"న్ని అధికార కాంగ్రెస్‌పార్టీ నాయకాగ్రణులలో ఎందరు బాహాటంగా బలపరుస్తారో తెలియచేస్తే, జనసామాన్యం సంతోషించి కృతజ్ఞత లర్పిస్తారు.

శ్రీమతి నందినిగారు యిటీవల కొందరు వణిజ ప్రవరులనుండి ఒక లక్ష రూపాయిల విరాళాన్ని స్వీకరించారట:- సొంత వాడకానికి కాదు- "ముఖ్యమంత్రి నిధి"లో జమకడతారు:- అధికార హోదాలో స్వయానా ముఖ్యమంత్రుల పేరిట రాష్ట్రంలో నిధులుంటాయి:- ముఖ్యమంత్రులు అందులోంచి డబ్బుతీసి దానధర్మాలకు వినియోగిస్తూంటారు:- ప్రజాస్వామ్య సోషలిస్టు పరిపాలనా వ్యవస్థలో కూడా లౌల్టిటి మహారాజుల సంప్రదాయాలను కొన్నింటిని ముఖ్యమంత్రులు నేటికి పాటిస్తున్నారు;- అందుకేకద శ్రీ మహావిష్ణువు అంశ అంతోయింతో ఉన్నవారికే రాజ్యాధికారం సంప్రాప్తిస్తుందని పెద్దలన్నారు;

కాంగ్రెస్ పరిపాలకుల ప్రత్యేక ధర్మాలలో నిధుల సేకరణ ఎంతో ముఖ్యమైనది:- తమ పార్టీ ఖర్చులకుగాను విరాళాలు తీసుకుంటారు:- అధికారికంగా చేసే వితరణలనూ స్వీకరిస్తారు;-ఇవన్నీ పరిపాటిగా వస్తున్న ఆదారాలు.

నరే, క్రిందట గురువారంనాడు శ్రీమతి నందినిగారికి కటక్‌లో [ధాన్నే తెలుగువాళ్ళు-కటకం అంటారు] పౌరసన్మానం జరిగినదట:- ఏతత్ కుదినమయంలో ఆమెకు ఒక లక్ష రూపాయల వర్సు బహూకరించారట:- ముఖ్యమంత్రి నిధికేనట కట్టుబడదివిం బారట:- లక్ష రూపాయిలనగా ఏ మాత్రం:- స్వల్పాతి స్వల్పం:- ఎదో. "చంద్రుడికి ఓ నూలుపోగు" అన్నట్లు, భక్తులు వాళ్ళ సంతోషంకోసం సమర్పించుకున్నారు.

అనునిత్యం జరిగే యిలాంటి వృత్తాంతాలను ఎవరూ పట్టించుకోరు;- కాని, ఉత్కళరాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులకు ఏలనోగాని యీ వ్యవహారం నచ్చలేదు:- వారందరూ జట్టుగా కలిసి వెళ్ళి శ్రీమతి నందినీ శతపథిగారి దర్శనం చేసుకున్నారు;- వర్సు స్వీకారంపట్ట తమ తీవ్ర నిరసన తెలిపారు:- వాళ్ళు యిలా విన్నవించుకున్నారు:- "అమ్మా:- చందాలు వేసుకుని లక్ష రూపాయిలు యిచ్చిన వారందరూ పేరు మోసిన బ్లాక్‌మార్కెట్ వ్యాపారులు-తప్పితే ప్రభుత్వంవారే బ్లాక్‌లిస్టులో పడేసిన కంట్రాక్టర్లు:- అలాంటి కళంక వ్యక్తులనుండి దానం స్వీకరిస్తే, కాంగ్రెస్‌పార్టీ నతీత్కీర్తికి మచ్చ వస్తుంది:- వాళ్ళతో నాయకులూ, మంత్రులూ, బాహాటంగా కలిసిమెలిసి తిరగడాన్ని మేము భరించలేము;- కాంగ్రెస్ ప్రతిష్ఠ దెబ్బతింటుంది:- అంచేత అక్రమ ధనార్జనపరుల నుండి విరాళాలు పరిగ్రహించరాదు."

యువజన కాంగ్రెస్ నాయకులలో శ్రీమతి నందినీ శతపథి ఏకీభవించలేదు;- యీ విషయంలో తన సిద్ధాంతాన్ని యిలా సూత్రీకరించారు ఆమె:- "బాక్‌మార్కెట్ వర్తకులనుండి విరాళం తీసుకోవడంలో ఎంతమాత్రమూ దోషంలేదు:- అమాటకొస్తే, అలాంటి సజ్జనులనుండి యింకా యింకా, వీలైనంత ఎక్కువగా, విరాళాలు సంగ్రహించాలి;- దాన ధర్మాల ఖర్చుకోసమేకదా- అక్రమ మార్గంలో వాళ్లకు ఏదైనా వరాలు అనుగ్రహించి తద్వారా వాళ్ల నుండి దానాలు పడితే తప్పిదమవుతుందిగాని, అయాచితంగా యిస్తే నిషేధంలా తీసుకోవచ్చును."

పీటి వ్యాపారం ద్వారా అపారలాభాలార్జిస్తూ, జాతీయార్థిక వ్యవస్థను చెదపురుగువలె దొలిచివేస్తున్న సంఘశత్రువులకూ పాలకవర్గాలకూ నడుమ గూఢానుబంధాలున్నాయనీ, ఆదానప్రదానాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయనీ ప్రజలకు తెలుసును:- అందులో రహస్యంలేదు;- కాంగ్రెస్‌పార్టీకి తూరి విరాళాలు బ్లాక్‌మార్కెట్ నిధులనుండే లభిస్తాయి:- నీతినిజాయితీలతో బతకుతూ, న్యాయదూర్గంలో శ్రమించేవారిదగ్గిర లక్షలూ కోట్లూ డబ్బుండడం అనభవం; మానవ క్షయికీ, ప్రతిభ మూలాన్నికి ప్రకృతిసిద్ధంగానే పరిమితులుంటాయి:- కానానాల ప్రకారం "అక్రమం" గాని పద్ధతులలో ఆర్జించినా, యితరుల శ్రమశక్తిని దోపిడీ చేస్తేగాని లక్షలూ కోట్లూ పోగుచెయ్యడం కుదరదు:- చట్టప్రకారం జరిగే దోపిడీని "కాపిటలిజమ్"- అంటారు:- దాన్ని మించిన దోపిడీని "బాక్‌మార్కెట్"- "లంచగొండితనం"- "అవినీతి" అంటారు:- దోపిడీలను అరికట్టి సాంఘిక న్యాయం చెకూర్చడానికే సామ్యవాద పద్ధతులను ప్రవేశపెడుతున్నట్లు పాలకులు హామీ యిస్తున్నారు:- న్యాయంగా, నైతిక మార్గంలో, ధనం సంపాదించేవారు లక్షలూ కోట్లూ విరాళాలివ్వలేరు:- అంచేత బాక్‌మార్కెట్‌నుండే కాంగ్రెస్‌పార్టీకిఅధికంగా విరాళాలందుతాయి:- లోపాయికారీతతంగం నడుస్తున్నప్పటికీ, కనీసం పార్టీలో అభ్యుదయవాదులు దీన్ని వ్యతిరేకించి, క్రమంగా స్వస్తి చెప్పిస్తారనే ఆశ ప్రజలలో యిటీవల ముసలెత్తింది:- అక్రమ ధనార్జనపరులను పక్షపాతం లేకుండా శిక్షిస్తామని అగ్రశాంగ్రెస్ నాయకులు పదేపదే హామీయిస్తున్నారు:- వాళ్ళ అంతరాత్మ యిప్పటికైనా మేల్కొంటున్నదని ప్రజలు భావించారు

శ్రీమతి నందినీ శతపథిగారి సూత్రీకరణ అందుకే విద్యుదాఘాతంగా ధ్వనిస్తున్నది:- ఆమె అభ్యుదయవాది:- మాజీ కమ్యూనిస్టు:- అలాంటి వ్యక్తినుండి ఉన్నత ప్రమాణాలు ఆశించేవారికి అవినీతి సమర్థన సంప్రాప్తించింది:- ఆమె తర్కం అపూర్వం:- ఆమె సంధాయిక్షి అద్భుతం.

ఫలానా ఘనులు అక్రమ మార్గాలలో ధనం ఆర్జిస్తున్నారని బాహాటంగా తెలిస్తే, ముఖ్యమంత్రిగా శ్రీమతి శతపథి కర్తవ్యమేమిటి:- చట్టరీత్యా వాళ్ళమీద చర్య తీసుకోవాలా:- లేకఅక్రమ ధనంలో విరాళరూపేణా వాటా తీసుకోవాలా:- "అలాంటి వాళ్ళ నుండి యింకా యింకా విరాళాలు సంగ్రహించాలి" అంటూ ఉత్సాహంగా మాటాడారు శ్రీమతి నందిని:- ఘనంగా చెప్పాననుకున్నారు:- విరాళాలు ఎంత ఎక్కువ తీసుకుంటే అంతఎక్కువగా బ్లాక్ మార్కెటును ప్రోత్సహించినట్లవుతుందని శ్రీమతినందినిగారికి అర్థంకాలేదు:- ఫలితం అంతేగదా:- వ్యాపారం చేసుకునేవారు దేవుళ్ళతోకూడా బేరం పెడతారు:- లక్షరూపాయిలు లాభంయిస్తే అందులో వెయ్యిరూపాయిలు ముడుపు చెల్లిస్తానంటారు:- అలాంటి వాళ్ళు ప్రతిఫలాపేక్ష లేకండా రాజకీయ పార్టీలకు ముడుపులు చెల్లిస్తారా?—"వాళ్ళ అక్రమకోర్కెలు తీర్చనంతకాలం-" విరాళ స్వీకారం అవినీతి కాదన్నారు నందినీ శతపథి;- సాన్నిధ్య సహకార, సంవర్గ దోషాలు అన్యోన్యాశ్రయాలన్నారు పెద్దలు: ఆదాన ప్రదానాలున్నచోట, మోహమాటాలు తప్పవు:- పరస్పర మైత్రికి ప్రాతిపదిక ఉభయవాంఛాసిద్ధి:- బ్లాక్‌మార్కెట్ దాతల కోర్కెలు గుట్టుచప్పుడు లేకండా నెరవేరుతూంటాయి:- శ్రీమతి నందినిగారి సూత్రంలోని తర్కాన్ని పూర్తిగా అంగీకరిస్తే చంబల్‌లోయ బందిపోటు ముఠాలనుండి సైతం విరాళాలు స్వీకరించవచ్చును;- అభ్యంతరం దేనికి:- సూత్రం ఒకటేకదా?

అభ్యుదయ వాదులుగా వీర సోషలిస్టులుగా చలామణి అవుతున్న నాయకులుకూడా యింత"సినికల్"గా ప్రవర్తిస్తున్నారు కనుకనే యువతరానికి కాంగ్రెస్‌పట్ల విశ్వాసం హరిస్తున్నది: నైతిక విలువలకు తిలోదకాలిచ్చినవాళ్ల సాంఘిక న్యాయాన్ని చేకూరుస్తారనుకోవడం కేవలం భ్రాంతి

అనంతపురం, తూర్పు గోదావరి జిల్లాలలో తీవ్రదుర్భిక్ష పరిస్థితులు

అనంతపురం: ఆగస్టు 21 (యు.ఎన్ ఐ)

అనంతపురంజిల్లా అంతటా తీవ్ర దుర్భిక్ష పరిస్థితులు నెలకొన్నాయి. మంచినీళ్ళ బావులన్నీ కూడా ఎండిపోయాయి. పశుగ్రాసం ఎక్కడా దొరకడం లేదు. వరుసగా మూడు సంవత్సరాలుగా జిల్లా అనావృష్టి పరిస్థితులకు గురిఅవుతున్నది.

బావుల క్రింద వేసిన వరినారు మళ్ళు ఎండిపోయాయి అక్కడ వాటువేసిన వరి పొలాలు ఎండిపోయాయి

రాగి నీరు పశుగ్రాసం దొరకక పోవడం వల్ల పశువులను ఎంతధర పలికినే అంతధరకు అమ్ముకుపోతున్నారు అనంతపురం పట్టణంలోను, గ్రామాలలోను కూడా కుందెడు నీరు 50 పైసలకు అమ్ముతున్నారు.

ధరలు పెరిగిపోవడం, నిరుద్యోగంవల్ల వ్యవసాయ కార్మికులు తీరని కష్టాలకు గురి అవుతున్నారు. బియ్యం, తిరస నాయిలు, చక్కెర మార్కెట్‌లో దొరకడం లేదు

తూర్పుగోదావరి జిల్లా

కాకినాడ:- తూర్పుగోదావరి జిల్లాలో పరిస్థితి చాలా దుర్భరంగా ఉన్నదని, విధానపరిషత్ సభ్యులు శ్రీ బి కృష్ణ మోహన్ నేడు విలేకరులకు చెప్పారు పెట్ట ప్రాంతాలలో పశుగ్రాసం, త్రాగేనీరు దొరకడం లేదని ప్రభుత్వం తక్షణ సహాయ చర్యలు ప్రారంభించాలని ఆయన కోరారు

బొంబాయి సమ్మె

(1వ పేజీ తరువాయి)

శాలలకు విద్యార్థులెవ్వరూ హాజరుకాలేదు. మహారాష్ట్ర ట్రాన్స్‌పోర్టు సమ్మె వల్ల పరిస్థితి ఇదివరలో కంటె ఇప్పుడు కొంత మెరుగు అయినట్లు అధికారులు తెలియజేశారు, రవాణా సంస్థలోని 44వేల మంది సిబ్బందిలోను 2,850 మందిని అరెస్టు చేసినట్లు పోలీసులు తెలియజేశారు.

బొంబాయి నగరంలో ప్రయాణికులకు రవాణా సౌకర్యం కల్పించే 16 వేల టాక్సీలుకూడా నేడు సాధారణ సమ్మె చేశాయి

రోటరీక్లబ్‌వారు పెన్షేటు సంస్థలు తమ కార్లను ప్రయాణికులకు పీలిసంతరకు ఉచితంగా రవాణా సౌకర్యం కల్పించారు.

కాలేజీ విద్యార్థులు సమాజ సేవా సంస్థలు 2 వందల మున్సిపల్ బస్సులలో రోడ్డుపైన ఉన్న చెత్తను తొలగించి తీసుకొని వెళ్ళారు.

సోమవారంలోగా డ్యూటీలకు హాజరైన సిబ్బందిపై ఎట్టి చర్య తీసుకోనవలసిన మున్సిపల్ కమిషనర్ జారీచేసిన ప్రకటనను సిబ్బంది ఎవ్వరు లక్ష్యపెట్టలేదని సిబ్బంది సంయుక్త కార్యాచరణ సమితి అధికార ప్రతినిధి తెలియజేశారు.

కర్నూలులో చేపపిల్లల పెంపకానికి ప్రాంతీయ కేంద్రం త్వరలోఏర్పాటు

కర్నూలు, ఆగస్టు 21 (పి.టి.ఐ)

60 సంవత్సరాల కితం కర్నూలులోనూ నుంకాపాలోనూ స్థాపించిన చేపపిలల పెంపకం కేంద్రాలు కేవలం రాయలసీమ ప్రాంతానికేకాక మొత్తం రాష్ట్రానికంతటికి చేపపిల్లలను పెద్దఎత్తున సరఫరా చేయగల్గుతున్నాయనీ, కర్నూలులోని కేంద్రం రాష్ట్రంలో ఏ ప్రాంతంలో చేప పిల్లలు అవసరమైనా వీలనుబట్టి ఆయా ప్రాంతాలకు వాటిని సరఫరా చేయటానికి రాయలసీమ అభివృద్ధి బోర్డు అనుమతించిందని కర్నూల్ పశువైద్యశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీమునావర్ సిద్దిక్ విలేకరులకు చెప్పారు.

కర్నూలుజిల్లాలో వర్షాభావ పరిస్థితులున్నప్పటికీ ఈ కేంద్రం ఇదివరకు లేనంతటి అధిక సంఖ్యలో చేపపిల్లలను ఉత్పత్తి చేయగలిగిందని ఆయనఅన్నారు

రాయలసీమ జిల్లాలతోకూడా ఇది సరలోకంటె అధికంగా చేపల పెంపకంపెరిగిన కారణంగా కర్నూలు, నుంకాపాలలో చేపపిల్లల కేంద్రాలు మరింత వృద్ధి చేయటమే కాక నంద్యాలలో మరో కేంద్రాన్ని నిర్మించామనీ, కర్నూలులో ప్రాంతీయ కేంద్రాన్ని ఏర్పాటు చేయటానికై ప్రయత్నాలు జరుగుతున్నాయనీ ఆయన చెప్పారు.

వచ్చే సమావేశాలలో పట్టణ ఆస్తుల బిల్లు

(1వ పేజీ తరువాయి)

శాసనం చేయడానికి పన్నెండు రాష్ట్రాలు అంగీకరించాయని, ఆరు రాష్ట్రాలు ఈ సంబంధంగా కేంద్రానికి అధికారాన్ని అధికారాన్నిస్తూ తీర్మానాలు చేశాయనిపీఠిత పేర్కొన్నారు

నిపుణుల బృందం పట్టణ ఆస్తులనగా ఏటిటో నిర్వచించినదని ఎటి అనుసరించి మినహాయింపులు ఇవ్వాలో సూచించినదని కూడా ఆయన తెలిపారు

నగదుమొత్తాలపై గరిష్ఠ పరిమితి

వ్యక్తులు తమవద్ద ఉంచుకొనే నగదు మొత్తాలపై గరిష్ఠపరిమితిని విధించడానికి సంబంధించి వాంచూకమిటి తాత్కాలిక నివేదికలో చేసిన సిఫారసును ప్రభుత్వ ఆమోదించే అవకాశం ఉన్నదని పత్రికలలో వచ్చినవార్తలు నిజంకాదని పార్లమెంటు ఆర్థిక సంబంధకమిటి సమావేశంలో ఆర్థికమంత్రి వై బి చవాన్ నేడు ఖండించారు.

వాంచూకమిటి సిఫారసు చేసినట్లు పెద్ద మొత్తాల నోట్లను చెలామణినుండి తీసివేయడం కాని దానికి సంబంధించిన ఇతరచర్యలను తీసుకొనడంకాని జరుగదని పార్లమెంటులో వచ్చిన వదంతులు అమ సత్యమని చవాన్ అన్నారు

పెద్దనోట్లు చలామణి రద్దు, దానికిసంబంధించిన ప్రతిపాదనలను పరిశీలించడంకాని చర్చించడంకాని ప్రస్తుతం జరుగదలేదని ఆయన వివరించారు

నగదు మొత్తాల గరిష్ఠపరిమితికి సంబంధించి వాంచూకమిటి తాత్కాలిక సిఫారసులను ప్రభుత్వం ఆమోదించే అవకాశం ఉన్నదని కొన్ని పత్రికలలో వచ్చినట్లు వార్తలను ఈ కమిటి సమావేశం లో కొందరు సభ్యులు ఆర్థికమంత్రి దృష్టికి తీసుకొని వచ్చారు.

కరువుపరిస్థితి దృష్ట్యా తక్షణ సహాయ చర్యలు

రాష్ట్ర ప్రభుత్వానికి స్వతంత్రపార్టీ విజ్ఞప్తి

విజయవాడ, ఆగస్టు 21 (పి.టి.ఐ)

రాష్ట్రంలో ఇదివరకెన్నడూ లేనంతగా ఏర్పడిన కరువు పరిస్థితి దృష్ట్యా తక్షణ సహాయ చర్యలు ప్రారంభించవలసిందిగా స్వతంత్రపార్టీ రాష్ట్ర ప్రభుత్వాన్ని అభ్యర్థించింది.

పై సర్ జిరిగేషన్ వనరులన్నింటికి మరమ్మతులు చేయించాలని మంచినీటి వనరులను పెంచవలసిందిగా స్వతంత్రపార్టీ రాష్ట్ర ప్రభుత్వాన్ని అభ్యర్థించింది.

పశువులకు ఇవ్వవలసిన మేతను అనుమతించాలనికూడా ఆ తీర్మానంలో కోరారు

దీనివల్లధరలు తగ్గుటమేకాక కరవు ప్రభావం తగ్గుతుందని అందులో పేర్కొన్నారు

ప్రతిజిల్లాలోను కరవు నివారణ పనులను నెలకొల్పి ఆహార ధాన్యాలను సేకరించి పేదప్రజలకు పంపిణీ చేయాలని పార్టీ తన కార్యకర్తలను ఉద్బోధించింది

బొల్లారం గంగపుత్ర సంఘం ఎన్నికలు

బొలారం ఆగస్టు 21

బొలారం గంగపుత్రసంఘం 60వ వార్షికసమావేశం యీనెల 20వ తేదీన నగర గంగపుత్ర సంఘం అధ్యక్షులు శ్రీ కె లక్ష్మణ్‌రావు అధ్యక్షతన జరిగినది ఈ కింది నూతన కార్యవర్గమును ఎన్నుకున్నారు:

అధ్యక్షులు: శ్రీ ఇ ఆర్. బాలయ్య ఉపాధ్యక్షులు: శ్రీ పి వి నర్సింహ్మ శ్రీ పి ఎల్ పాపయ్య, కార్యదర్శి: శ్రీ పి ఎస్ హనుమంతరావు సహాయ కార్యదర్శి: శ్రీ ఇ పి బాలరాజ్, చట్టల కార్యదర్శి: శ్రీ ఇ ఆర్ వెంటయ్య, పంచాయతీ కార్యదర్శి: శ్రీ పి. రాజయ్య మత్స్య కార్యదర్శి: శ్రీ పి. బాలయ్య విద్యాకీడా కార్యదర్శి: శ్రీ ఎం ఇ ఎస్ శేఖర్, ప్రచార కార్యదర్శి: శ్రీ జి కె. లక్ష్మి నారాయణ, కోశాధిపతి: శ్రీ పి ఎల్. నరసింహ్మ మరి తొమ్మిదిమంది కార్యవర్గ సభ్యులను కూడా ఎన్నుకున్నారు

వైస్‌ఛాన్సలర్‌కు వైద్యవిద్యార్థుల మెమొరాండం

హైదరాబాద్, ఆగస్టు 21

1970-71వ సంవత్సరం ఎమ్ బి బి ఎస్ మొదటి సంవత్సరంలో విద్యార్థులకు అడ్మిషన్లు ఆలస్యంగా జరిగినందువల్ల విద్యార్థుల అమూల్యమైన కాలం వ్యర్థమైందనీ, అక్టోబర్ చివరి వారంలోగా మొదటి సంవత్సరం వరిక్షలు పూర్తిచేయాలనీ ఉస్మానియా, గాంధీ వైద్యకళాశాలల ఎమ బి బి ఎస్, మొదటి సంవత్సరం విద్యార్థుల పక్షాన ఒక ప్రతినిధివర్గం ఉస్మానియా విశ్వవిద్యాలయం వైస్‌ఛాన్సలర్ శ్రీ నరోత్తమరెడ్డికి మెమొరాండం సమర్పించారు

అక్టోబర్‌లో పరీక్షలునిర్వహించి మూడు వారాలలోగా ఫలితాలు ప్రకటించాలనీ, ఈ విద్యార్థులకు నవంబర్ ఒకటవ తేదీనుండి రెండవ సంవత్సరంలో ప్రవేశం కల్పించి తరగతులు నిర్వహించాలనీ వారు కోరారు ప్రతినిధివర్గానికి శ్రీ సిద్ధిక్ నాయకత్వం వహించారు.

వాణిజ్య పన్నురద్దుకు రాష్ట్రాల వ్యతిరేకత

న్యూఢిల్లీ, ఆగస్టు 21 (యు ఎన్ ఐ, పి టి ఐ)

పొగాకు, చక్కెరపై, పన్నులపై మినహా ఇతర సరకులపై వాణిజ్య పన్నుల స్థానే సెంట్రల్ ఎక్సైజ్ సుంకం విధించడానికి రాష్ట్ర ప్రభుత్వాలు సుముఖంగా లేవని ఆర్థిక మంత్రి శ్రీ వై. బి. చవాన్, పార్లమెంట్ సభ్యుల సంప్రతింపుల సంఘానికి చెప్పారు.

జాతీయాభివృద్ధి మండలి సమావేశంలో కొంతకాలం క్రిందట యీ ప్రతిపాదన చర్చకు వచ్చినదని మంత్రి చెప్పారు

రాష్ట్రాలకు ఇచ్చిన రుణాలపై కేంద్ర ప్రభుత్వం వసూలు చేస్తున్న వడ్డీరేటు చాలా ఎక్కువగా ఉన్నదని పలువురు సభ్యులు విమర్శించారు రాష్ట్రాల రుణభారం తగ్గించాలని వడ్డీ రేటును ఒకటి శాతానికి తగ్గించాలని సభ్యులు కోరారు.

ప్రణాళికల నుండి కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న మొత్తాలపై ఐదు శాతందాకా వడ్డీ చెల్లిస్తున్నదని, అందువల్ల రాష్ట్రాలకు ఇచ్చే రుణాలపై వడ్డీ తగ్గించడం సాధ్యంకాదని శ్రీ చవాన్ చెప్పారు

1972 మార్చి నెలాఖరునాటికి రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్రానికి 6780 కోట్లు బాకీ పడ్డాయని, దీనిని మాఫీ చేయడమంటే ఆ మేరకు కేంద్రం నష్టపడగలదని అయితే యీ అంశాన్ని ఆర్థిక ఫైనాన్స్ కమిషన్ పరిశీలనకు నివేదించామని శ్రీ చవాన్ వివరించి చెప్పారు

రిజర్వు బ్యాంకులో రాష్ట్రాల ఓవర్ డ్రాఫ్టులు రాష్ట్రప్రభుత్వాల ఆర్థిక పరిస్థితి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంబంధాలు నేటి సమావేశంలో చర్చకు వచ్చాయి.

1972మార్చి 31వ తేదీ నాటికి రాష్ట్ర ప్రభుత్వాల ఓవర్ డ్రాఫ్టు 500కోట్లు ఉన్నదని, ఏప్రిల్ నెలలో ఇది 641కోట్లకు పెరిగినదని ఆయన చెప్పారు ఓవర్ డ్రాఫ్టుల చెల్లింపులను గూర్చి అదనపు ఆర్థిక వనరులు సమకూర్చుకోవడాన్ని గూర్చి రాష్ట్ర ముఖ్యమంత్రులకు లేఖలు వ్రాసామని శ్రీ చవాన్ చెప్పారు

కమతాల గరిష్ఠ పరిమితిబిల్లు నిరంతర చర్య'

స్వతంత్రపార్టీరాష్ట్ర సందలివిమర్శ

విజయవాడ, ఆగస్టు 21 (పి టి ఐ)

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన కమతాల గరిష్ఠపరిమితి విధింపు బిల్లు "అత్యంత అహేతుకమైనదని, నిరంకుశమైనదని సర్వదాయకమైనదని, రాజకీయ ఉద్దేశ్యాలతో కూడుకున్నదని" స్వతంత్ర పార్టీ పేర్కొన్నది.

భూవసతిలేని వ్యవసాయ కార్మికుల సమస్యను ఈ బిల్లు పరిష్కరించాలనదని ఈ పార్టీ అభిప్రాయం వెలిబుచ్చింది

దూస్వాములనుండి స్వాధీనం చేసుకున్న మిగులు భూమికి హేతుబద్ధమైన నష్టపరిహారం చెల్లి బాలని, ఆర్డినెన్సు అమలులో వచ్చిన తేదీనుండే ఈ బిల్లును అమలు జరపాలని స్వతంత్రపార్టీ రాష్ట్ర మండలి ఒక తీర్మానంలో రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది

స్వాధీనం చేసుకున్న మిగులు భూమిలో 60 శాతాన్ని షెడ్యూల్ కులాలు, తిరగతులకు, 40 శాతం ఇతర సేనుకబడిన తరగతులకు, మిగిలిన 10 శాతాన్ని సమాజంలోని బలహీనవర్గాలకు పంపిణీ చేయాలని కూడా పార్టీ రాష్ట్ర మండలి అభ్యర్థించింది

మైనర్లు, మేజరు, అవివాహిత బాలికలను సమానంగా చూడాలని కూడా అందులో కోరారు

బరోడాలో విద్యార్థులపై బాష్పవాయు ప్రయోగం

బరోడా ఆగస్టు 21 (యు ఎన్ ఐ)

బరోడా యూనివర్శిటీ విద్యార్థులపై పోలీసులు నేడు బాష్పవాయువు ప్రయోగించారు

యూనివర్శిటీకి ఎదురుగా ఉన్న పోలీసు చౌకీపై విద్యార్థులు అంతకుముందు రాళ్ళు రువ్వగా, పోలీసులు యూనివర్శిటీ ఆవరణలో ప్రవేశించి లాఠీఛార్జీ చేశారు కొందరు విద్యార్థులను నిర్బంధించి లోపలికి తీసుకుపోయారు.

విద్యారంగం సంస్కరణలకు సంబంధించి గుజరాత్ విద్యార్థులు పదేపదే చేపట్టిన బంద్‌కు వ్యతిరేకంగా విద్యార్థులు ఆందోళన జరుపుతున్నారు.

నగరంలో నేడు

ఉస్మానియా విశ్వవిద్యాలయం మాడల్ హైస్కూల్‌లో ప్రదర్శనకు ఉదయం 10.30 గంటలకు యూనివర్శిటీ సెనెట్ హాలు పిన్నిపాల్ డాక్టర్ ఎస్ వి. సుబ్బారావు ప్రారంభోత్సవం చేస్తారు.

నాంపల్లి రోడ్‌లోని 74 అరుంధతి నగర్, బిడియల్ హోటల్లో పాయింట్ 4-30 గంటలకు చక్షిణ హైదరాబాద్ లయన్స్ క్లబ్ సభ్యుల సమావేశం జరుగుతుంది శంకరాచార్యులవారు ప్రవచిస్తారు.

మహారాష్ట్ర విధానసభ ప్రతిపక్షాల వాకౌట్

బొంబాయి, ఆగస్టు 21 (యు ఎన్ ఐ)

బొంబాయి మున్సిపల్ సిబ్బంది సమ్మెపై ప్రతిపక్షాలు తెచ్చిన సావధాన తీర్మానాన్ని విధానసభ డిప్యూటీ స్పీకరు శ్రీ ఆర్ వి దేశ్ నిరాకరించారు రూలింగ్ ఇచ్చినందుకు నిరసనగా ప్రతిపక్ష సభ్యులు మొత్తం నేడు విధానసభ నుండి వాకౌట్ చేశారు

వాకౌట్‌కు ముందు సభలో అరగంట సేపు గలభా జరిగింది.

టాంక్‌బండ్‌పై ప్రమాదాలలో ముగ్గురి మృతి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 21

గతవారం టాంక్‌బండ్‌పై సంభవించిన రెండు ప్రమాదాలలో ఒక ఆటోరిక్షాలోని ఇద్దరు ప్రయాణికులు, మోటారుసైకిలుపై ప్రయాణంచేసే ఒక వ్యక్తి మరణించారు

మొదటి ప్రమాదం ఈనెల 17న జరిగింది. హైదరాబాద్ నుండి సికింద్రాబాద్ వైపునకు వస్తున్న ఒక మోటారుకారు ఎదురుగా వస్తున్న ఆటోరిక్షాను ఢీకొనగా ఆటోరిక్షాలోని ఇద్దరు ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారు. వారిద్దరినీ ఆస్పత్రిలో చేర్చారుకాని గాయాల తీవ్రత కారణంగా వారు మరణించారు

ఈ సంఘటన కంటే కొద్దిరోజుల ముందుగా ఒకకారును దాటిపోవాలని ప్రయత్నించే మరొక కారు తొందరపాటులో పూర్తిగా కుడివైపుగా వెళ్ళిపోయి ఎదురుగా వస్తున్న మోటారు సైకిలుతో ఢీకొన్నది. ఆ మోటారుసైకిలు నడుపుతున్న వ్యక్తి అక్కడికక్కడే మరణించాడు. మోటారు సైకిలు వెనుకసీటుపై కూర్చున్న వ్యక్తికి కాళ్ళు ముందుసీటుపై కూర్చున్న ఒక మహిళకు గాయాలయ్యాయి.

ఈ రెండుకేసులు పోలీసు అసిస్టెంట్ కమిషనర్ శ్రీ రామయ్య పర్యవేక్షణలో దర్యాప్తు జరుగుతున్నది.

సోనార్ మృతి పట్ల లోక్‌సభ సంతాపం

న్యూఢిల్లీ, ఆగస్టు 21

పార్లమెంటు సభ్యుడు డాక్టర్ ఎ. జి సోనార్ మృతి పట్ల నేడు లోక్‌సభలో సంతాపం ప్రకటించారు విద్యారంగంలోను హరిజనాభివృద్ధి రంగంలోను శ్రీ సోనార్ సేవలను స్పీకర్ శ్రీలాన్. ప్రధాని ఇందిరా గాంధీ కొనియాడారు.అయన ఆత్మశాంతికి సభలో కొద్ది సేపు మౌనం పాటించారు

క్రీడా భూమి

చదరంగం పోటీ 16వ ఆట డ్రా

రెమ్‌జానిక్, ఆగస్టు 21 (రాయిటర్)

స్పాస్కీ, ఫిషర్లమధ్య జరుగుతున్న ప్రపంచ చదరంగం పోటీ 16వ ఆట నిన్నరాత్రి డ్రా అయింది. 40వ ఎత్తుగడ తర్వాత యదార్థవారం ఆటను వాయిదా వేయవలసి ఉండగా 90 నిమిషాలు ఆడనంగా తీసుకొని ఇద్దరూ ఎదురెదురుగా కూర్చుంది ఆడారు చాలా స్వల్పమైన పొరపాట్లుచేస్తూ ఇద్దరూ 60 ఎత్తుగడల దాకా ఆటనడిపారు అయితే ఆటను వాయిదా వేయడానికి రెఫ్రీ అంగీకరించక పోవడంతో ఇద్దరూ డ్రాకు అంగీకరించారు

* * *

రుమేనియాకు కెనెడియన్ టెన్నిస్ పురుషుల సింగిల్స్ టైటిల్

టొరాన్టో, ఆగస్టు 21 (ఏ పి.)

కెనెడియన్ ఓపన్ టెన్నిస్ పురుషుల సింగిల్స్ టైటిల్‌ను రుమేనియాకు చెందిన ఇలీనస్టేస్ గెలుచుకున్నారు.

రొడీషియాకు చెందిన ఆండ్రిల్‌పాటన్‌ను ఓడించిన స్టేస్ 72వేల 800డాలర్ల విలువగల ఈ టైటిల్‌ను సంపాదించారు.

* * *

రొడీషియా క్రీడాకారులకు బ్రిటన్ పాస్‌పోర్టులు నిరాకరించే సూచన

లండన్, ఆగస్టు 21 (ఎ.ఎన్.ఐ)

మూనిక్‌లోజరిగే ఒలంపిక్ పోటీలలో పాల్గొనే రొడేషియా క్రీడాకారులకు బ్రిటన్‌పాస్‌పోర్టులుఇవ్వరలయకోలేదని అధికార వర్గాలద్వారా తెలిసింది

పి.టి.ఐ. ఉద్యోగి సర్దేశాయ్ మృతి

బొంబాయి, ఆగస్టు 21 (పి.టి.ఐ)

ప్రెస్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా వార్తా సంస్థలో సర్కులేషన్ విభాగం ప్రధానాధికారి శ్రీ కె.జి సర్దేశాయ్ మెదడులో రక్తస్రావానికి అంతరాయం ఫలింగా ఆస్పత్రిలో నేటి రాత్రి మరణించారు అంత్యక్రియలు రేపు ఉదయం జరుపుతారు

ఆయనకు భార్య,

'మిగులు భూములపై ఆక్రమణకు ఉద్యమం'

గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు సంఘటితం కావాలని మార్క్సిస్ట్ నాయకుల విజ్ఞప్తి

విజయవాడ, ఆగస్టు 21 (యు ఎస్ ఐ)

"మితవాద ధోరణిలో ఉన్న భూసంస్కరణ శాసనాలైనా అమలు జరపాలంటే, సంఘటితంగా పటిష్టవంతమైన పోరాటాలు జరపడంద్వారా మాత్రమే" అది సాధ్యమవుతుందని మార్క్సిస్ట్‌పార్టీ నాయకులు అన్నారు.

మార్క్సిస్ట్‌పార్టీ ఆధ్వర్యాన నిన్న ఇక్కడ జరిగిన పెద్ద బహిరంగ సభలో ప్రసంగిస్తూ వారు పైవిధంగా అన్నారు.

వ్యవసాయ రంగంలో వ్యవస్థాపరమైన మార్పులు సాధనకుఎడతెగకుండా పోరాటం జరపాలని మార్క్సిస్ట్‌పార్టీ ప్రధాన కార్యదర్శి, సుందరయ్య, అఖిల భారత కిసాన్ సభ అధ్యక్షుడు ఎ. కె. గోపాలన్, పోలిట్ బ్యూరో సభ్యులు మాకినేని బసవపున్నయ్య ఉద్బోధించారు.

భూకమతాలపై గరిష్ఠ పరిమితులు తగ్గించాలనే ఆశయం నెరవేరకుండా చేయడంలో పెద్దపెద్ద భూస్వాములకు తోడ్పడే రీతిలోనే ప్రస్తుతం తలపెట్టిన భూసంస్కరణ శాసనాలు ఉన్నాయని శ్రీ సుందరయ్య అన్నారు.

ట్రిబ్యునల్పవల పనిజరగదనీ, అందువల్ల "పోలీస్ నిర్బంధ కాండను స్థైర్యం ఎదిరించి" మిగులుభూమిఆక్రమించుకొనేట్టు గ్రామస్థాయిలో ప్రజలను సిద్ధంచేయాలని ఆయన విజ్ఞప్తిచేసారు. పేదలు, వ్యవసాయ కార్మికులు మెదలైన పనిచేసేవారు, అతికేవ్రజలను "కాట్టడం" ద్వారా పాలక వర్గాలూ, భూస్వాములూ దౌర్జన్యమార్గాలకు తలపడ్డారని ఆయన ఈ సందర్భంలో పేర్కొన్నారు.

ప్రజల సంక్షేమంపట్ల నిజంగా శ్రద్ధ ఉంటేపక్షంలో, ఇందిరాగాంధీని బలపరుస్తున్నవారు సైతం ఈ ప్రజాపోరాటాలలో చేరవచ్చని ఆయన చెప్పారు మితవాద కమ్యూనిస్ట్‌పార్టీని దృష్టిలో పెట్టుకొనే ఆయన ఈ మాట అన్నారనేది స్పష్టమవుతున్నది

భూకమతాల పరిమితి తగింపు శాసనాలు తీసుకురావడానికి ప్రభుత్వం ఎంతో వ్యతిరేకతకోరడం వల, భూస్వాములు తమ మిగులు భూములను బంధువులపేరు మీదనే అవకాశం లభించినదనీ, అందువల్ల వాస్తవంగా భూమి దున్నేవారికి కానీ, భూరహితులకు కానీ ఇతర పేద వర్గాలకుకానీ పంచడానికి మిగులు భూమి ఏమీ లభించదనీ శ్రీ ఎ. కె. గోపాలన్ అన్నారు

"అపరిమితుల తగ్గింపు శాసనంవచ్చినా కేంద్రంలోనూ, రాష్ట్రాలలోనూ ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వాలు దానిని అమలు పరచవు"వని ఆయన అన్నారు. అందువల్ల ఆశావహాన్ని అమలుపరచి, అర్హులైనవారికి మిగులు భూమి పంచేట్టుగా ప్రజలే సంఘటితమై ప్రభుత్వంమీద ఒత్తిడి తీసుకురావాలని శ్రీ గోపాలన్ అన్నారు.

స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఈ పాతిక సంవత్సరాలలోనూ, ప్రభుత్వ భూములుతగ్గి పరోక్షపన్నులు అధికమైనాయి. తద్వారా పేదప్రజానీకంపై పన్నుల భారం విపరీతమైనదని శ్రీ గోపాలన్ అన్నారు,

ప్రస్తుత పాలనాయంత్రాంగం భూసంస్కరణ శాసనాలను అమలు పరచడానీ, ప్రజాపోరాటాలు, త్యాగాలద్వారా మాత్రమే వ్యవస్థాపరమైన మార్పులు పొందుతాగలవనీ శ్రీ బసవపున్నయ్య అన్నారు

భూకమతాలపై గరిష్ఠపరిమితిని 10-15 ఎకరాలకు తగ్గించాలనీ, స్వాధీనపరచుకునే మిగులు భూమి కింద భూస్వాములకు ఎట్టిపరిహారం చెలించరాదనీ పేర్కొంటూ ఆ సభ ఒక తీర్మానం ఆమోదించినది.

కండజోడుకంటె 'కాంటాక్ట్‌లెన్స్' సురక్షితమని వెల్లడి

న్యూఢిల్లీ, ఆగస్టు 21 (పిటిఐ)

సరిగా అమర్చినపక్షంలో కండ్లజోడు కంటె 'కాంటాక్ట్‌లెన్స్' ఎంతోసురక్షితమైనదని, మెరుగైనదనీ రెండు దిశాబ్దాల అనుభవం అనంతరం డాక్టర్లు చెప్పారు.

మయోపియా ఉన్నవారికి ఇవిఎంతో ప్రయోజనకరమైనవి భారతదేశంలో సుమారు 20వేల మంది. కాంటాక్ట్‌లెన్స్‌ల వల్ల భూపుపొందుతున్నారు కాంటాక్ట్‌లెన్స్ వినియోగిస్తున్నవారి సంఖ్య ప్రపంచంలో 2కోట్ల వరకు ఉన్నది

మనదేశంలో వీటాసుమారు 2వేలమందికి పైగా కాంటాక్ట్‌లెన్స్ అమర్చుకున్నారు.

న్యూఢిల్లీలోన ఆంధ్ర నిరోధక జాతీయసంస్థకు చెందిన కాంటాక్ట్‌లెన్స్ యూనిట్ గతమూడు సంవత్సరాలలోను సుమారు 700 మందికి కాంటాక్ట్‌లెన్స్ అమర్చింది 10 వేలకుపైగా స్టాక్‌లెన్స్‌లను ఈ సంస్థ ప్రైవేటు ప్రాక్టీషనర్లకు సరఫరా చేసింది

ధన్‌బాద్ జిల్లాలో కార్మికులపై కాల్పులు: ఒకరి మరణం

పాట్నా, ఆగస్టు 21 (యు ఎన్ ఐ)

ధన్‌బాద్ జిలాలో కుమారీధూబి ఇంజనీరింగ్ వర్క్స్‌పెద్ద కార్మికులపై నిన్న పోలీసులు కాల్పులు జరపగా ఒకరు మృతి చెందారు మరొకరు గాయపడ్డట్టుకూడా నేడు ఇక్కడకు అధికారికంగా సమాచారం అందినది.

కోపోద్రిక్తులైన కార్మికులు అంతకు ముందు కాజాలతో పోలీసు బృందంపై దాడి చేసారనీ, ఒక మేజిస్ట్రేటు, పోలీస్ సబ్‌ఇన్‌స్పెక్టర్ గాయపడ్డారనీ అధికారులు తెలిపారు.

కొంతమంది తమతోటి కార్మికులను సస్పెండ్ చేయడంపట్ల నిరసనగా కార్మికులు సమ్మెచేస్తున్నారు.

స్వతంత్రపార్టీనుండి పెద్దఎత్తున రాజీనామాల వార్త పై లచ్చన్న ఖండన

విజయవాడ, ఆగస్టు 21 (పి.టి.ఐ)

శ్రీ ఎన్. జి రంగా రాజీనామా తరిమిలా వందలాది కార్యకర్తలు స్వతంత్ర పార్టీకి రాజీనామాచేసారన్న వార్తలు నిజం కాదని రాష్ట్ర స్వతంత్రపార్టీ అధ్యక్షుడు శ్రీ జి లచ్చన్న చెప్పారు.

కార్యవర్గ సభ్యులు 29 మందిలోను ఐదుగురు, పార్టీ కార్యకర్తలు 29 మంది మాత్రమే పార్టీకి రాజీనామా చేసారని ఆయన ఇక్కడ విలేకరులతో చెప్పారు

రైతాంగం పూర్తిగా అంతరించిపోయే ప్రమాదం ఏర్పడిన పరిస్థితులలో శ్రీ రంగా, మరి కొందరు సహచరులు స్వతంత్ర పార్టీనుంచి విడిపోవడం అత్యంత విచారకరమని ఆయన అన్నారు.

రాష్ట్రంలో చిత్రకళా ప్రదర్శనల అభివృద్ధికి 10 వేలు కేటాయింపు

విద్యామంత్రి శ్రీరామమూర్తి వెల్లడి

విజయవాడ, ఆగస్టు 21 (పి.టి.ఐ)

రాష్ట్రంలో చిత్రకళా ప్రదర్శనలను అభివృద్ధి చేయడానికి తమ మంత్రిత్వశాఖ 10వేల రూపాయలను ప్రత్యేకంగా కేటాయించినట్లు రాష్ట్ర విద్య సాంస్కృతిక వ్యవహారాలశాఖ మంత్రి శ్రీ కొట్టం శ్రీరామమూర్తి గతరాత్రి ఇక్కడ ప్రకటించారు

ఆంధ్ర అకాడమీ ఆఫ్ ఆర్ట్స్ అధ్యక్షుడైన ఏర్పాటుచేసిన తొమ్మిదవ వార్షిక ప్రదర్శనకు పారితోషికాలివ్వడమేగాక ఆయువ కళాకారులకు విశేషంగా ఆదరణ కలిగించడానికి రాష్ట్రంలోన వివిధ అకాడమీల పనితీరును మెరుగుపరచి, సమన్యాయ పరచేందుకు ప్రభుత్వం ఇటీవలే ఒక కమిటీని నియమించినట్లు ఆయన తెలిపారు.

కేవలం పట్టణాలకు పరిమితంకాకుండా విస్తృతమైన పరిధిలో చిత్రకళా ప్రదర్శనలు ఏర్పాటు చేయడంద్వారా సామాన్య ప్రజలలో చిత్రకళ పట్ల ఆసక్తిని కలుగజేయాలని ఆయన కళాకారులకు విజ్ఞప్తి చేసారు.

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల వద్ద 82 లక్షల టన్నుల ధాన్యం నిల్వ

న్యూఢిల్లీ ఆగస్టు 21 (యు ఎన్ ఐ)

ఈ సం ఆరంభం నాటికి రిజర్వులో ఉన్న ధాన్యాలు కాకుండా, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వద్ద మొత్తం 82 లక్షలటన్నుల ఆహార ధాన్యాలు ఉన్నట్టు వ్యవసాయ శాఖ సహాయమంత్రి శ్రీ ఎ పి షిండే నేడు లోక్‌సభలో డాక్టర్ కర్ణిసింగ్ ప్రశ్నకు లిఖితంగా సమాధానమిస్తూ తెలియజేసారు

ప్రస్తుతం వాడుకోవలసిన 25 లక్షల టన్నులు కాకుండా 57 లక్షల టన్నుల ధాన్యాలు అదనపు నిల్వగా ఉంటాయని మంత్రి చెప్పారు.

'హితవాద' పత్రిక తిరిగి ప్రారంభం

నాగపూర్, ఆగస్టు 21 (పిటిఐ)

గత నాలుగురోజుల తర్వాత "హితవాద"ఆంగ్ల దినపత్రిక నేడు తిరిగి వెలువడింది. కొన్ని అనివార్య కారణాలవల్ల ఆ పత్రిక గత నాలుగు రోజులు వెలువడలేదని మేనేజిమెంటు ప్రకటనలో పేర్కొన్నది.

అమనగల్లు సమితిలో కలరాసోకి 13 మంది మరణం

అమనగల్లు, ఆగస్టు 21

అమనగల్లు సమితిలోని పెక్కు గ్రామాలలో కలరా ప్రబలంగా ఉంది, కలరా సోక ఇంతవరకు 13 మంది మృతిచెందారు అమనగల్లులోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంవారు కలరా నిరోధానికై ఎంతోకృషి చేస్తున్నప్పటికి తగినన్ని మందులు వారి వద్ద లేవు.

సమితి అధ్యక్షుడు శ్రీ ఎల్. నరహరి రెడ్డి మహబూబ్‌నగర్ జిల్లాకలెక్టరును జిల్లా ఆరోగ్య, వైద్య శాఖాధికారిని తక్షణమే అవసరమైన మందులు సరఫరా చేయవలసిందిగా కోరారు.

24న నగరంలో యజుర్ ఉపాకర్మ

హైదరాబాద్, ఆగస్టు 21 (పి టి ఐ)

ఈనెల 24వతేదీ గురువారంనాడు యీ దిగువ ప్రదేశాలలో యజుర్ఉపాకర్మ జరుగుతుంది.

నల్లగుంట శంకరమఠంలో ఉదయం 9-30కి శ్రీ కల్యాణసుందరశాస్త్రి యజుర్ ఉపాకర్మ జరిపిస్తారు.

హుడీకర్‌బాగ్‌లోని రిజైర్డ్ సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్రీ వీరరాఘవయ్యంగార్ ఇంట్లో ఉదయం 9-30కి శ్రీ రామనాథ్‌శాస్త్రి యజుర్ఉపాకర్మ జరిపిస్తారు.

ఆసీర్‌పేట 6-3-864/4 ఇంట్లో శ్రీ కె ఎస్. విశ్వనాథ గణపతి, సికింద్రాబాద్ హైదర్‌బస్తీ సత్యనారాయణ దేవాలయంలో శ్రీ పరమేశ్వరశాస్త్రి శ్రీ జి.ఎస్. రామమూర్తిశాస్త్రి యజుర్ఉపాకర్మ జరిపిస్తారు

పశ్చిమాసియా సమస్య పరిష్కారానికై ఈజిప్టుకు అమెరికా కొత్త సూచన

కైరో, ఆగస్టు 21 (పి టి ఐ)

పశ్చిమాసియా సమస్య పరిష్కారానికై అమెరికా ఈజిప్టుకు కొత్త ప్రతిపాదనను అందజేసింది.

గత గురువారంనాడు జరిగిన ఈజిప్టు జాతీయ అసెంబ్లీలో అధ్యక్షుడు సాదత్ ఈ విషయాన్ని సూచనప్రాయంగా తెలిపారని తెలిసింది

అయితే ప్రతిపాదనపట సాదత్ ప్రత్యేక ఆసక్తి ఏమీకనబరచలేదు. ఇందులో కొత్తఅంశాలేమీలేవని ఆయన అన్నట్లు తెలిసింది.

విభేదాల పరిష్కారానికి పాకిస్తాన్ రాజకీయ పార్టీల చర్చలు

రావల్పిండి, ఆగస్టు 21 (ఎ.ఎఫ్ పి.)

ప్రభుత్వ స్థాయిలో నన్నిమిత సహకారం, రాజకీయ పార్టీల మధ్య విభేదాల పరిష్కారం మున్నగు అంశాల గురించి పీపుల్స్ పార్టీ, నేషనల్ అవామీ పార్టీ, జమాతె-ఉల్-ఉలేమా-ఏ-ఇస్లామి పార్టీల సమావేశంతో చర్చించినట్లు వాయవ్య సరిహద్దు రాష్ట్రం ముఖ్యమంత్రి మౌలానామఫ్తి, మహమ్మద్ నిన్న పెషావరులో అన్నారు.

పాక్ అధ్యక్షుడు భుట్టోతో పాటు మిగతా పార్టీల నాయకులు కూడా ఈ చర్చలలో పాల్గొన్నట్లు ఆయన తెలిపారు.

ఈ చర్చలో ఒకరి మీద ఒకరికి అపనమ్మకం మినహా మరేమీ కన్పించలేదని ఆయన చెప్పారు.

నిజామాబాద్ జిల్లా పోలీసులపై ఆరోపణ

నిజామాబాద్, ఆగస్టు, 21

నిజామాబాద్ జిల్లా అర్మూరు తాలూకాలోని గాంధీ నగర్ జాన్పువ్యుడైన లింగం వల్ల రాజన్న మురళం గ్రామస్తులకు అనుమానాస్పదంగా ఉన్నది.

జిలాలోని పోలీసు అధికారులు ఈ విషయంలోని నిజాన్ని బయటకు తీయడానికి శ్రద్ధవహించడంలేదని అనుకుంటున్నారు.

నిజామాబాద్ జిల్లా పౌర హక్కుల రక్షణకమిటీ ఇది దారుణ హత్యఅనీ పేర్కొంటూ ఒక కర పత్రాన్ని విడుదల చేసింది దీనికి వ్యతిరేకంగా ఉద్యమాన్ని నిర్మించడానికి జిల్లా ప్రజాతంత్ర శక్తులను, ప్రజాస్వామ్య పార్టీలు ముందుకు రావలసిందిగా కోరింది.

వీడీలు చుట్టడంలో పోటీ నిర్వహణ

నిజామాబాద్, ఆగస్టు 21

నిజామాబాద్ లయన్స్‌క్లబ్, కార్మిక సంక్షేమశాఖ కలిసి స్వాతంత్ర్య రజతోత్సవాల సందర్భంగా ఏర్పాటుచేసిన పోటీలలో బీడీలు చుట్టడం అన్నది కొత్త అంశం పెద్దబీడీలను చుట్టడంలో వరగుడు జుబూమతి గులామ్ అహమదీ తారాసాహెబ్ బీడీ ఫ్యాక్టరీకిచెందిన శ్రీమతి బి దుర్గిజ్ బాయి రెండు గంటలలో 800 బీడీలు చేసి గెల్చుకున్నది. రెండవ బహుమతి తాహర్ పొడెకర్ ఫ్యాక్టరీకిచెందిన శ్రీమతి లక్ష్మీ బాయి గెల్చుకున్నది చిన్న బీడీలు చుట్టడంలో నజుక్‌ఖాన్ ఫ్యాక్టరీకి చెందిన శ్రీమతి లక్ష్మీబాయి ప్రథమబహుమతి పిక్కూసా ఫ్యాక్టరీకి చెందిన శ్రీమతి బంటులక్ష్మీబాయి రెండవ బహుమతి గెల్చుకున్నారు.

బిజినేపల్లి సమితి కరువు ప్రాంతంగా ప్రకటించాలని విజ్ఞప్తి

(ఆంధ్రభూమి విలేకరి)

నాగర్ కర్నూల్, ఆగస్టు 21

బిజినేపల్లి పంచాయతీ సమితి సర్వసభ్య సమావేశం ఇటివల ఇన్‌చార్జి అధ్యక్షుడు శ్రీ ఎ. సుదర్శనం అధ్యక్షతన జరిగింది

బిజినేపల్లి సమితి కరువు పరిస్థితులకు గురైన ప్రాంతంగా పరిగణించవలసిందిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయాలని సమావేశం నిర్ణయించింది సమితి ప్రాంతంలో పరిగానం కరువైపోయిందనీ, వ్యవసాయ కూలీలకు ఏవిధంగాను కూలీ లభించనందున నిరాహార పరిస్థితులను ఎదుర్కొంటున్నారనీ సభ్యులు తెలియ చేసారు

సమితి ప్రాంతంలో ప్రారంభించిన అభివృద్ధి కార్యక్రమాలను త్వరితగా పూర్తి చేయడానికై వర్షాలు తీసుకున్నట్లు బి. డి. వో శ్రీ ఎస్ హెచ్ పేమ రాంద్ర రావు సభ్యులకు తెలియ చేసారు

కర్నూలులో కవి సమ్మేళనం

(ఆంధ్రభూమి విలేకరి)

కర్నూలు, ఆగస్టు, 21

భారత స్వాతంత్ర్య రజతోత్సవ సందర్భంగా జిలా తెలుగు రచయితల సంఘం ఆధ్వర్యాన స్థానిక స్వామి వివేకానంద సంస్కృతోన్నత పాఠశాల ఆవరణలో కవి సమ్మేళనం జరిగింది.

శ్రీ కె వి శివ శర్మ ఈ సమ్మేళనానికి అధ్యక్షతవహించారు డాక్టర్ సి యం కృష్ణమూర్తి తెలుగు సాహిత్యాన్ని గురించి ఉపన్యసించారు దాదాపు ఇరువది మంది స్థానిక యువకవులు తమ స్వీయ రచనలు పఠించారు

సంఘ కార్యదర్శి శ్రీ హీరాలాల్ పాల్గొనడంలో కోరలకు. కవులకు స్వాగతంచెప్పి, పూలమాలకు బదులు "శ్రీ అరవింద ప్రబోధము" అను పుస్తకాలను బహూకరించి,కవి సమ్మేళనంలో పాల్గొన్న కవులను సన్మానించారు.

బంగ్లాదేశ్‌తో త్వరలో భూటాన్ దౌత్యసంబంధాలు

తిమ్‌ఫూ, ఆగస్టు 21 (పి టి ఐ)

"భారతదేశాన్ని మినహా ఇతర దేశాలతో దౌత్యసంబంధాలు పెట్టుకొనేఉద్దేశ్యంకానీ, "కొంతలో ప్రధానక క్రింద తప్ప ఇతర దేశాలనుండి నేరుగా సహాయస్వీకరణకు ఏర్పాటు చేసుకునే ఉద్దేశ్యం" కానీ ప్రస్తుతానికిలేదని భూటాన్‌రాజధాని థింపూలో జిగ్మేసింగ్యే దోర్జీ స్పష్టంగా చెప్పారు.

"సరియైనరీతిలో సంబంధాలు నిలబెట్టుకోవడం ఇప్పుడప్పుడే బైనాతో దౌత్య సంబంధాలు ఏర్పాటు చేసుకొనే అవకాశం కూడా లేదని ప్రపంచ పత్రికా విలేకరులతో తొలిసారిగా మాట్లాడుతూ నిన్న ఇక్కడ ఆయన చెప్పారు

"బైనాతో మాకు సరియైన సంబంధాలే ఉన్నాయి. పరిస్థితులలో ఉచితమైనవే, విభేదాలుకాని మాకులేవు" అని ఆయన అన్నారు.

దౌత్యసంబంధాలఏర్పాటుకుసంబంధించి బంగ్లాదేశకు "ఒక ప్రత్యేకత" ఉన్నదని ఆయన అన్నారు "మొదటిది, అది మా పొరుగుదేశం, రెండవది, ఉభయదేశాల అభివృద్ధి సాధనకు వీలుగా బంగ్లాదేశ్‌తో వాణిజ్య, ఆర్థిక రంగాలలో సహకారానికి అవకాశాలు ఉన్నాయి. అందువల్ల త్వరలోనే బంగ్లాదేశ్‌తో దౌత్య సంబంధాలను ఏర్పాటు చేసుకోవచ్చు" అని ఆయన చెప్పారు.

మహబూబ్‌నగర్‌లో సహాయ కార్యక్రమాలకు 20 లక్షలు

మహబూబ్‌నగర్, ఆగస్టు 21

మహబూబ్‌నగర్‌జిల్లాలో కరువుసహాయ పనులకు జిల్లాకలెక్టర్ శ్రీ ఎం. ఆనందుల్లా నయీద్ 20 లక్షలు కేటాయించారు.

ఇందులో 10 లక్షలు సహాయ కార్యక్రమాలకు 5 లక్షలు తాగే నీటి పథకాలకు, 5 లక్షలు తక్కువ వర్షం కురిసిన తాలూకాలు ప్రత్యేకించారు

మహబూబ్‌నగర్‌జిల్లాలో వర్షాలు పెద్దగాలేవు. మొన్న మహబూబ్‌నగర్ నుండి తిమ్మాజీపేటవరకు జల్లులుపడ్డాయి,

ప్రతి మునిసిపాలిటీలో హోమియో వైద్యశాల ఏర్పాటుకై సూచన

హైదరాబాద్, ఆగస్టు 21

తెలంగాణా ప్రాంతంలోని "ఏ" క్లాసు మునిసిపాలిటీ లన్నిటిలో హోమియో వైద్యశాలలను ఏర్పాటు చేయాలని, శాసనసభ్యులు తెలంగాణా ప్రాంతపు హోమియోపథ్ కళాశాలనిచదివించాలని తెలంగాణాహోమియో మెడికల్ గ్రాడ్యుయేట్ల సంఘం జిల్లాయ వైద్యశాల డైరెక్టరుకు సమర్పించిన మెమొరాండంలో కోరినది.

ఖమ్మంలో 12 హరిజన వాడలకు విద్యుద్దీపాలు

ఖమ్మం, ఆగస్టు 21

ఖమ్మంజిల్లా వట్టంలో గుట్టలబజార్ హరిజనవాడకు ఆగస్టు 15నాడు విద్యుచ్ఛక్తి సరఫరా ప్రారంభించారు జిలా మొత్తంలో 12 హరిజనవాడలకు ఈ సందర్భంలో విద్యుచ్ఛక్తి సౌకర్యం కల్పించినట్లు డివిజన్ ఇంజనీర్ తెలిపారు.

గాంధాసిరి గ్రామానికి విద్యుచ్ఛక్తి సరఫరాను జిలాకలెక్టర్ ఈనెల 14వతేదీన ప్రారంభించారు.

జక్కోరలో సహపంక్తి భోజనాలు

బాన్సువాడ, ఆగస్టు 21

బాన్సువాడ తాలూకాలోని జక్కోర గ్రామంలో ఈనెల 16వ తేదీనాడు స్వాతంత్ర్య రజతోత్సవాలలో భాగంగా సహపంక్తి భోజనాలు జరిగాయి అన్ని కులాలకు చెందిన సుమారు 600 మంది కలిసి భోంచేశారు.

లలిత కుమారికి వైద్య శాస్త్రంలో ఆరు స్వర్ణపతకాలు

వరంగల్, ఆగస్టు 21

ఉస్మానియా విశ్వవిద్యాలయం ఎమ్.బి. బి.ఎస్. ఫైనల్ పరీక్షలలో ఆరు స్వర్ణ పతకాలు వరంగల్ కాకతీయ వైద్యకళాశాల విద్యార్థి డాక్టర్ లలితకుమారికి లభించాయి. మొన్న సాయంత్రం జరిగిన స్నాతకోత్సవంలో ఈ పతకాలు బహూకరించారు.

ఆరు స్వర్ణపతకాలను పొందిన డాక్టర్ లలితకుమారి పై చదువులకు విదేశాలకు కళ్లడానికి వైద్యశాస్త్రాన్ని ప్రదర్శించాడు ఆమె ప్రస్తుతం ఉస్మానియా వైద్యకళాశాలలో 'పనూత' శాస్త్రంలో ఎమ్. డి. చేస్తున్నారు.

గౌరారం పద్మశ్రీ క్లబ్

గజ్వేల్, ఆగస్టు 21

తన్మశ్రీ క్లబ్ సర్వసభ్యసమావేశములో ఈ క్రింది కార్యనిర్వాహక సభ్యులుగా ఏకగ్రీవముగా ఎన్నికైనారు.

అధ్యక్షులు: శ్రీ యస్. వి. క్రిష్ణారావు, ఉపాధ్యక్షులు: శ్రీ బి. నర్సింహారెడ్డి. కార్యదర్శి: శ్రీ వి మల్లయ్య, సహాయ కార్యదర్శి: శ్రీ ఎ మనోహర్, కోశాధికారి: శ్రీ జి. కేశవరెడ్డి. (స్వ వి.)

వ్యాపారసరళి

ఉస్మాన్‌గంజ్ ధరలు

మెసర్స్ కె. జయప్రకాశ్‌రామ్ అండ్ కంపెనీ

21-8-72

తెల్లజొన్నలు	115-00	116-00
తపేర్	105-00	106-00
పచ్చ "	104-00	105-00
పసుపు	180-00	250-00
కందులు	150-00	160-00
ఎర్రకందులు		
చిన్నవి	130-00	140-00
పెనలు	155-00	160-00
మినుములు	210-00	230-00
శనగలు	130-00	135-00
ఉలవలు	80-00	82-00
బెము	150-00	210-00
నలు	93-00	96-00
తెదలు	85-00	86-00
మక్కజొన్నలు	100-00	110-00
మిర్చి	250-00	310-00
చింతపండు	130-00	200-00
ఎలిగడ్డ	45-00	65-00
ఉలిగడ్డ	38-00	45-00
గోధుమలు	110-00	125-00
కుసుమలు	116-00	120-00
నువ్వులు	250-00	315-00
ఇలాతి పలుకులు		
పెద్దవి	200-00	210-00
అముదాలు	139-00	140-00
పెద్ద కందిపప్పు	210-00	215-00
చిన్న కందిపప్పు	190-00	195-00
మినప పప్పు	315-00	326-00
పెసర పప్పు	230-00	235-00
శనగ పప్పు	150-00	153-00
పిరినగ పప్పు	195-00	200-00
దనియాలు	135-00	160-00
ఇలాతాయి	150-00	170-00
పొంగలు	165-00	170-00

ఊరూరా స్వాతంత్ర్య రజతోత్సవాలు

రామగోపాల్‌పేట

నిజాంబాద్ లోని రామగోపాల్ పేటలో డాక్టర్ డి హనుమంతరావు పతాకావిష్కరణ చేసారు. శ్రీ ఎం శంకరయ్య పిల్లలకు మిఠాయి పంచారు.

శ్రీ డి రాజు వందనసమర్పణ చేసారు.

నల్గొండ గ్రంథాలయం

నల్గొండలోని-భారత ప్రభుత్వ క్షేత్ర పరిశోధనాలయం, జిల్లా గ్రంథాలయ సంస్థలు స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్ర గ్రంథాలయంలో విద్యార్థి కవి సమ్మేళనం ఏర్పాటు చేసారు.

ఎన్. జి కళాశాల తెలుగుశాఖ అధిపతి డాక్టర్ దూలిపాళ శ్రీరామమూర్తి అధ్యక్షత వహించారు

క్షేత్ర పరిశోధనాలయ అధికారి శ్రీ ఆర్ ఆర్ రావు అతిథులకు స్వాగతంచెప్పారు

గ్రంథపాలకులు శ్రీ కె నాగేశ్వరరావు వందన సమర్పణ చేసారు.

దారుషఫా

దారుషఫా, చార్మినార్, పాలిటిండ, మొగలపురా రేంజిలలో స్కూళ్ళరిపబ్లిక్ ఇన్స్పెక్టర్ కార్యాలయాలపై జమాతె ఇస్లామీ మాజీకట్టం, ఎం బాలకృష్ణారావు, శ్రీమతి అమీరున్నిసా బేగం మహమ్మద్ జమాలుద్దీన్ వరుసగా జాతీయ పతాకాలను ఎగురవేసారు.

భమ్మం

భమ్మం పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో జిల్లా కలెక్టర్ శ్రీ గులాం జిలాని త్రివర్ణ పతాకం ఆవిష్కరించారు.

భమ్మం జిలాకు చెందిన 71 మంది స్వాతంత్ర్య సమరయోధులను జిలాకలెక్టర్ అంతరంగిక కార్యదర్శి శ్రీ జి నారాయణ రావు సత్కరించి పరిచయం చేయించారు

జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ ఆర్. శుభనసుందరరెడ్డి తదితరులు ప్రసంగించారు.

మౌంట్‌ఫోర్ట్ హైస్కూలులో స్కౌట్ కాయికి జిల్లా కలెక్టర్ ప్రారంభోత్సవం చేసారు.

జిల్లా విద్యాశాఖాధికారి, శ్రీమతి పి జయసేగరం అధ్యక్షత వహించారు.

గుడిమల్కాపూర్

హైదరాబాద్‌లోని గుడిమల్కాపూర్‌లో శ్రీ దత్తాత్రేయ భజనమండలి అధ్యక్షుడు శ్రీ సి రా శే శ్యా మ్ పతాక వందనం చేసారు

పెంగ్విన్ పెక్స్‌టైల్స్

పెంగ్విన్ టెక్స్‌టైల్స్ ఫ్యాక్టరీలో మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఎ ఆర్ ఎన్. రామస్వామి చెట్టియార్ పతాకారోహణం జేసారు

డైరెక్టర్ శ్రీమతి కమలా రామస్వామి మిఠాయి పంచారు

వివిధ పోటీలలో గెలుపొందిన వారికి మేనేజింగ్ శ్రీ ఎ. వి శేషమూర్తి బహుమతి ప్రదానం చేసారు

దుందిగల్

స్వాతంత్ర్య రజతోత్సవాలసందర్భంగా యీ నెల 14 న అర్ధరాత్రివేళ దుందిగల్ గ్రామంలో దాదాపు వేయిమంది జాగరణల ఊరేగింపు జరిపారు

15 వ తేదీ ఉదయం జిల్లా పరిషత్ హైస్కూలు ఆవరణలో ప్రధానోపాధ్యాయుడు శ్రీ ఎం వి రామిరెడ్డి జెండా వందనం చేసారు

వివిధ పోటీలలో గెలుపొందిన వారికి శ్రీరామచంద్రరావు బహుమతి ప్రదానం చేసారు

కరీంనగర్ జిల్లా

రజతోత్సవాల సందర్భంగా సిరిసిల్ల, వల్లభపూర్, మంథెల్లి, పెద్దపల్లిలో పబ్లిక్ టెలిఫోన్ కార్యాలయాలను పారంభించారు

కాగడాల ఊరేగింపు

ఈనెల 14 నాటి రాత్రి విద్యార్థి పరిషత్తుకు చెందిన 150 మంది కరీంనగర్‌లో కాగడాల ఊరేగింపు జరిపారు

కరీంనగర్ జన్ డిపోలో డివిజనల్ కంట్రోలర్ శ్రీ జి వెంకటేశ్వర్లు మువ్వన్నెల జాపటాను ఎగురవేసారు ఎస్ స్టాండులో డిపో మేనేజర్ శ్రీ పి వై. దినకుమార్ పతాకావిష్కరణ చేసారు. ఆ తర్వాత బస్సులను అందంగా అలంకరించి పట్టణంలో ఊరేగించారు

ఈ సందర్భంగా ఏర్పాటయిన సభకు పోలీస్ సూపరింటెండెంట్ శ్రీ ఎస్ కృష్ణకుమార్ బహుమతి ప్రదానం చేసారు

బస్టాండులో దీపాలంకరణకు జిలా కలెక్టర్ అధ్యక్షుడు శ్రీ వి శ్రీనివాసరావు పారంభోత్సవం చేసారు. ఈ సందర్భంగా లయోన్స్ శాఖవారు బస్ స్టాండులో పబ్లిక్ టెలిఫోన్‌ను ఏర్పాటు చేసారు

రాష్ట్ర స్థాయిగల తరగతి సిబ్బంది సంఘం కరీంనగర్ శాఖ కార్యాలయంలో అధ్యక్షుడు శ్రీ పి రాజనర్సు జెండావందనము చేసారు.

ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. మల్లయ్య తదితరులు పాల్గొన్నారు

మార్కెట్ కమిటీ కార్యాలయంలో కరీంనగర్‌లోని మార్కెటింగ్ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ జెండావందనం చేసారు.

జిల్లా రెవెన్యూ అధికారి శ్రీ జి. హనుమంతరెడ్డి మార్కెట్ కమిటి అధ్యక్షుడు శ్రీ ఎం కృష్ణారెడ్డి తదితరులు ప్రసంగించారు

ఫస్గర్ వాడిలోని అప్పర్ ప్రైమరీ స్కూలులో పిరివ తరగతికి జిల్లాపరిషత్ అధ్యక్షుడు శ్రీ వి. శ్రీనివాసరావు పారంభోత్సవం చేసారు జిలా విద్యాశాఖాధికారి శేషం వెంకయ్య అధ్యక్షత వహించారు.

ప్రధానోపాధ్యాయుడు శ్రీ డి. గంగాధరరావు అతిథులకు స్వాగతం చెప్పారు

మున్సిపాలిటీ అధ్యక్షుడు శ్రీ కె ఆర్. గోపాలరావు, స్కూళ్ల డిప్యూటీ ఇన్స్పెక్టర్ శ్రీ నారాయణ స్వామి, ఉపాధ్యాయ సంఘాధ్యక్షుడు శ్రీ వి మల్లేశం తదితరులు ప్రసంగించారు

శ్రీ ఆదినారాయణ వందన సమర్పణ చేసారు

సుల్తానాబాద్

ఈనెల 14 నాటి రాత్రి 12 గంటలకు సుల్తానాబాద్ సమితి సర్వసభ్య సమావేశం జరిగింది. సమితి అధ్యక్షుడు శ్రీ జి రాజారెడ్డి అధ్యక్షత వహించారు.

శ్రీయుతులు టి శాంతారావు, హనుమంతు, నారాయణరావు గోపాల్‌రెడ్డి, ఎ. రామచందర్‌రావు, నారాయణరెడ్డి తదితరులు ప్రసంగించారు,

అమరవీరుల ఆత్మశాంతికై సభ్యులు రెండు నిమిషాల మౌనం పాటించారు.

మెట్‌పల్లి

స్వాతంత్ర్య దినోత్సవాల సందర్భంగా ఈనెల 14న అర్ధరాత్రివేళ మెట్‌పల్లి సమితి సర్వసభ్య సమావేశం జరిగింది సమితి అధ్యక్షుడు శ్రీ వి వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు.

శ్రీయుతులు దేవూరి రాజు గుప్త, గంగుల భూమయ్య ప్రతాపరెడ్డి, ఎస్. మురళీధరరావు తదితరులు ప్రసంగించారు

అమరవీరుల ఆత్మ శాంతికై సమావేశంలో రెండు నిమిషాలు మౌనం పాటించారు

మంథని

మంథని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సాంస్కృతిక ప్రదర్శనలు జరిగాయి 14 నాటి అర్ధరాత్రి మంథని సమితి సర్వసభ్య సమావేశం జరిగింది సమితి అధ్యక్షుడు శ్రీ వి వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు

అమర వీరులకు సమావేశంలో శ్రద్ధాంజలి ఘటించారు,

కల్వచెర్ల

మంథని సమితి, కల్వచెర్ల గ్రామంలో సర్పంచ్ శ్రీ బాస్కరరావు జాతీయ జెండాను ఎగురవేసారు విద్యుచ్ఛక్తి సరఫరాకుటూడా ఆయన ప్రారంభోత్సవం చేసారు

జగిత్యాల

జగిత్యాల సమితి కార్యాలయంపై అధ్యక్షుడు శ్రీ దర్మారావు పతాకావిష్కరణ చేసారు.

శ్రీయుతులు సర్వయ్య, నారాయణరావు ఎం ఎ. జబ్బార్ తదితరులు ప్రసంగించారు.

స్వాతంత్ర్య సమరయోధుడు శ్రీ ఎస్. రాజేశ్వరరావును ఈ సందర్భంలో సన్మానించారు.

బాక్ డెవలప్‌మెంట్ అధికారి శ్రీ సి హనుమంతరావు వందనసమర్పణ చేసారు

ధర్మపురి

ధర్మపురిలో గ్రంథాలయ భవనానికి జగిత్యాల సమితి అధ్యక్షుడు శ్రీ ఎస్. జనార్దనరెడ్డి ప్రారంభోత్సవం చేసారు

బండిలింగాపురం

కరీంనగర్ జిల్లా పెద్దపల్లి తాలూకా బండ లింగాపురం గ్రామంలో సర్పంచ్ శ్రీమతి సామలింగుబాయి పతాకావిష్కరణ జరిపారు పట్వారి శ్రీ ఎ రంగారావు టెలిఫోన్ కొత్తకార్యానికి ప్రారంభోత్సవం జరిపారు

నాగపురి

వరంగలు జిల్లా జనగామ తాలూకాలోని నాగపురి గ్రామ జిలా పరిషద్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులగు శ్రీ డి లక్ష్మీనారాయణ ఆధ్వర్యాన రజతోత్సవ వేడుకలు జరిగాయి దీపాలంకరణతో పాఠశాల రెండు రోజులు వెలుగొందింది ఊరేగింపు పతాకావిష్కరణ బహిరంగసభ. ఆటల పోటీలు సాయంత్రము సాంస్కృతిక కార్యక్రమములు, విజేతలకు విద్యార్థులకు విద్యాకమిటి ఉపాధ్యక్షులగు శ్రీ జి. నరసింహారెడ్డి చేత బహుమతి ప్రదానము. సర్వాయి పాపయ్య దళమువారి బుర్రకథ విదిత వేషధారణ జానపద నృత్య పదర్శనలు జరిగాయి సాంస్కృతిక ప్రదర్శనలు శ్రీ కె గోపయ్య వందన సమర్పణచేసారు

మెటుపల్లి

మెటపల్లి మునిసిపల్ బ్యాంకు ఉద్యోగుల క్లబ్ స్వాతంత్ర్యరజతోత్సవాల సందర్భమును పురస్కరించుకొని శ్రీ వి వి. ప్రభాకరరెడ్డి అధ్యక్షతన ఉత్సవం జరిగింది.

బ్యాంకు అధికారులు సిబ్బంది బాల్ బ్యాడ్‌మింటన్ క్వాంట్స్ ఆటలపోటీలు నిర్వహించారు. విజేతలకు శ్రీ మహమ్మద్ అలీ బహుమతులు పంచారు తరువాత సాంస్కృతిక కార్యక్రమం జరిగింది

కోటపల్లి

నిజామాబాద్‌లోని శ్రీరాంపూర్ కోటపల్లి లో పట్టణ పద్మశాలి యువజనసంఘం అధ్యక్షుడు డాక్టర్ డి కిషన్ స్వాతంత్ర్య రజతోత్సవాల సందర్భంగా జాతీయ పతాకావిష్కరణ చేసారు.

ఈ కార్యక్రమంలో శ్రీయుతులుసంఘపు నర్సయ్య, బి రాజేశ్వర్, ఓ. ఆశోక్, కె కిషన్, ఎం. ప్రకాశ్, జి నారాయణ దరపసింగ్ పభృతులు పాల్గొన్నారు.

పిల్లలకు మిఠాయి పంచిపెట్టారు

మేడిచల్

మేడిచల్ పంచాయతీ సమితిలో నున్న గుండ్లపోచంపల్లి ప్రాథమిక పాఠశాల భవనముపై శ్రీ యస్ నర్సింహారావు ప్రధానోపాధ్యాయులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సమావేశమునకు శ్రీ కె. వెంకటామారెడి సర్పంచ్ అధ్యక్షత వహించారు శ్రీ బి ఎ నారాయణ శ్రీ ఎం. నారాయణరెడ్డి, శ్రీరాములు శ్రీ పీతాంబరము, విద్యార్థులు ఎం. మల్లారెడ్డి ఎం. రాంరెడి, జి నర్సింహాశాస్త్రి బి బుచ్చిరెడ్డి ప్రసంగించినారు.

ఆటల పోటీలో గెలుపొందిన విద్యార్థులకు శ్రీ కె వెంకటామారెడ్డి బహుమతులు ఇచ్చినారు

ఉపాధ్యాయుడు శ్రీ దశరథ వందన సమర్పణ చేశారు

విద్యార్థులకు మిఠాయి పంచారు.

సిద్దిపేట

స్థానిక నూతనోన్నత పాఠశాలలో భారత స్వాతంత్ర్య రజతోత్సవం వైభవంగా జరిగింది. ఉదయం ప్రధానోపాధ్యాయులు శ్రీ కె రామవాదార్యులు పతాక వందన కార్యక్రమం జరిపి ఎస్ సి సి ఆఫీసరు శ్రీ ఎం చందశేఖర్ చేతను, కబ్బెట్టచేతను, నమాజస్వీకార పెరేడు జరిపించారు సాయంకాలం శ్రీ కె కామేశ్వర రావు మెదక జిల్లా డిప్యూటీకలెక్టరు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆర్ డి వో. శ్రీ ఎం. సూర్యనారాయణ మాతనంగా ఎన్నుకోబడిన విద్యార్థిసంఘ సభ్యులు డి వేంధరి (అధ్యక్షుడు) కె రాజేశం (కార్యదర్శి) కె మనోహర్ సాంస్కృతిక కార్యదర్శి) బి రాజన్న (క్రీడాకార్యదర్శి) చేత ప్రమాణ స్వీకారం చేయించి, అయా పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రదానం చేశారు

15 తేదీ రాత్రి సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. శ్రీ వేముగంటి నరసింహాచార్యులు రచించిన "స్వతాత్ర్యసిద్ధి" అనే నాటిక 'భగత్ సింగ్' చిత్ర పాఠాలి నయము. "గొల్లసుద్దులు" మున్నగువాటిని ప్రదర్శించి విద్యార్థులు ప్రేక్షకులను రంజింప చేశారు. (స్వ.వి.)

హుస్నాబాదు

హుస్నాబాదు గ్రామములో 15 వ తేదీ నాడు గాంధీ రాష్ట్రీయ స్మారక ట్రస్టువారి కసూర్బాబాల్‌వాడిని మాజీ శాసనసభ్యులు శ్రీ బి లక్ష్మీకాంతారావు ప్రారంభోత్సవం చేసారు. బాలవాడి టీచరు అతిథులకు స్వాగతం పలికారు సమావేశములో శ్రీ మ హ మ్మ ద్ పా షా కసూర్బాబాల్‌వాడి ముఖ్యోద్దేశాలను తెలిపారు

బొమ్మనదేవపల్లి

జాన్సీబాద్ తాలూకాలోని బొమ్మన దేవపల్లిలో 18 వేల వ్యయంతో నిర్మించిన స్కూలు భవనానికి పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ జి. కృష్ణారెడ్డి ప్రారంభోత్సవం చేశారు.

జాన్సీబాదలో హరిజనవాడకు విద్యుచ్ఛక్తి సరఫరాను సమితిలో హరిజన సభ్యుడైన శ్రీ కాశీరామ్ ప్రారంభించారు.

మోతె గ్రామం

25వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భముగా కీమగల్ జిల్లాలోని మోతె గ్రామ పాఠశాలలో గ్రామసర్పంచ్ శ్రీ గంగారాం అధ్యక్షతన శ్రీ దయానంద్ ఎం రాజారాం స్వాతంత్ర్య దినోత్సవ ప్రాముఖ్యతను ఉపన్యసించారు. తర్వాత ప్రధానోపాధ్యాయుడు శ్రీ భూషేశ్వర్ పాఠశాల అవసర పరిస్థితులు గురించి, గ్రామప్రజ లందరికి తెలియజేశారు సహాయోపాధ్యాయుడు శ్రీ కె. రాజారాం కార్యక్రమమునకు విచ్చేసిన గ్రామ ప్రముఖులకు పాఠశాల తరపున ధన్యవాదములర్పించారు ఆతర్వాత బంగాదేశ్ పోరాటములో మృతిచెందిన వీర సైనికుల ఆత్మశాంతికై ఒక నిమిషం మౌనము పాటించారు.

ఉదయం 11 గంటల నుండి సాయంకాలము 5 గంటల వరకు బాల బాలికల ఆటలపోటీలు జరిపి బహుమతులు పంచి పెట్టారు.

కరీంనగర్

కరీంనగర్‌లోని ఆర్.ఎస్.ఎస్ కార్యాలయ సిబ్బంది స్వాతంత్ర్యదిన రజతోత్సవ వేడుకలు ఘనముగా జరుపుకున్నారు శ్రీ హనుమాయ్ చౌహాన్ త్రివర్ణపతాకం ఆవిష్కరించారు శ్రీ వి రామేశం స్వాతంత్ర్యదిన ప్రాధాన్యత, దేశ ప్రగతిపట్ల ప్రజల కర్తవ్యములను గురించి ప్రసంగించారు బాలురకు మిఠాయి పంచిపెట్టారు.

తోటపల్లి

కరీంనగర్ జిలా తోటపల్లిలోని ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు శ్రీ లి హనుమయ్య స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా పతాకావిష్కరణ చేశారు ఆటల పోటీలు నిర్వహించారు సాయంత్రం ఆవిద్యాధికారి శ్రీ వి శంకర్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఆటల పోటీలలోని విజేతలకు బహుమతి ప్రదానంచేశారు. గ్రామ సమితులు శ్రీ భీగబాబురావు శ్రీ తిరుపతి రావు మొదలినవారు ఉపన్యసించారు.

సర్వ గ్రామం

ఆత్మకూరు తాలూకా సర్వగ్రామంలోని మోడిమిక పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవ సందర్భ గా పతాకోత్సవ తర్వాత పతాకావిష్కరణజరిపారు అధికసంఖ్యలో గ్రామ ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వివిధ ఆటలపోటీలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు బాలబాలికలకు మిఠాయి పంచిపెట్టారు.

నిజామాబాద్ కార్మికుల సమ్మె పరిష్కారానికి కేంద్రమంత్రి యత్నం

న్యూఢిల్లీ ఆగస్టు 21 (యు ఎన్ ఐ)

సిమెంట్ ఫ్యాక్టరీల కార్మికులు మేనేజిమెంట్ మధ్య నాయ్యమైన ఒప్పందం కుదర్చడానికి సకల ప్రయత్నాలు చేస్తామని కార్మిక మంత్రి శ్రీ కాడిల్కర్ నేడు లోక్ సభలో ఒక సావధాన తీర్మానానికి సమాధానమిస్తూ ప్రకటించారు.

తాత్కాలిక సహాయం సమస్యపై కార్మికుల్ని సమ్మె చేస్తున్నారనీ, కార్మిక ప్రతినిధులు యాజమాన్య ప్రతినిధులతో అనుచర్చలు జరిపామనీ, విభేదాలు కొంతవరకు తగ్గినవనీ శ్రీ కాడిల్కర్ వివరించారు

ఈ సాయంత్రం తిరిగి చర్చలు కొనసాగించనున్నట్టు శ్రీ కాడిల్కర్ తెలియజేసారు.

రెండు రాష్ట్రాలలో 'మిగులు' డాక్టర్లు

న్యూఢిల్లీ ఆగస్టు 21 (పిటిఐ)

రాజస్థాన్‌లో 400 మంది ఒరిస్సాలో 660 మంది డాక్టర్లు అదనంగా ఉన్నట్టు సమాచారం అందినదని ఆరోగ్య కుటుంబ నియంత్రణశాఖల ఉపమంత్రి శ్రీ ఎ కె కిస్కు నేడు లోక్‌సభలో ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు

మరి ఏ ఇతర రాష్ట్రం నుండి ఈ విధంగా మిగులు డాక్టర్లు ఉన్నట్టు వర్తమానం లేదని ఆయన చెప్పారు.

రాజస్థాన్‌లోని డాక్టర్లు ఇతర రాష్ట్రాలకు వెళ్లడానికి ఇష్టపడటం లేదని మంత్రి శ్రీ ఉమాశంకర్ దీక్షిత్ అనుబంధ ప్రశ్నకు సమాధానమిస్తూ తెలియజేసారు.

ఢిల్లీ సంఘటనలపై న్యాయవిచారణ

ప్రభుత్వం నిర్ణయించినట్టు పార్లమెంటులో మంత్రి పంత్ ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 21 (యు ఎన్ ఐ)

హోమ్‌గార్డ్స్ అధికారి హత్యా సంఘటన పరిణామాలు, ఆ తరువాత ఢిల్లీ పరిసరాలలోని షాహిద్‌పరాలో జరిగిన సంఘటనలన్నీటిపైన న్యాయవిచారణ జరిపించాలని ప్రభుత్వం నిర్ణయించినట్టు హోమ్‌శాఖ సహాయమంత్రి కె సి పంత్ నేడు లోక్ సభలో ప్రకటించారు

ఆ సంఘటనలపై దర్యాప్తు జరుగుతున్నదనీ, శీఘ్రగతిన అది పూర్తికాగలదనీ ఆయన చెప్పారు.

బాయిదా తీర్మాన ప్రతిపాదనకు శ్రీ ఎస్. ఎమ్ బెనర్జీ ప్రభృతులు ఇచ్చిన నోటీసును స్పీకర్ సభలో పోటింగ్‌కు పెట్టిన సందర్భంలో శ్రీ పంత్ పైవిధంగా ప్రకటించారు దానికి అవసరమైన 50 మంది సభ్యుల మద్దతుకూడా లభించలేదు. ప్రతిపక్ష పార్టీలకు చెందిన 48 మంది సభ్యులు మాత్రం దానిని బలపరచారు

బాయిదా తీర్మాన ప్రతిపాదనకు సభ అనుమతి లభించలేదని ఆ తరువాత స్పీకర్ దిల్లాన్ ప్రకటించారు.

రాజ్యసభనుండి వాకౌట్

షాహిద్‌పరా సంఘటనలపై ప్రభుత్వం తీసుకున్న వైఖరిపట్ల నిరసనగా, రాజ్యసభ సమావేశంనుండి నేడు జనసంఘ సభ్యులు వాకౌట్ చేసారు

ప్రభుత్వ వైఖరి ఏమాత్రం సంతృప్తికరంగాలేదని వాకౌట్‌కు పూర్వం డాక్టర్ భాయ్‌మహావీర్ తెలిపారు.

హత్యానంతరం సంఘటనలపై న్యాయ విచారణ జరిపించగలమని హోమ్‌శాఖ సహాయమంత్రి పంత్ తెలిపారు

వెనుకబడిన వర్గాల సంక్షేమానికి 275 కోట్ల వ్యయం

న్యూఢిల్లీ, ఆగస్టు 21

వెనుకబడిన తరగతులు ఇతర వర్గాలలో సమాన స్థాయికి వచ్చేటట్టు వారి సంక్షేమానికిగాను గత 18 సంవత్సరాలలో 275 కోట్ల రూపాయలను ఖర్చుచేసినట్టు విద్యాశాఖ ఉపమంత్రి శ్రీ కె ఎస్. రామస్వామి నిన్న లోక్‌సభలో ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు

నాలుగవ ప్రణాళికలో ఇందుకోసం 142 కోట్ల రూపాయలు కేటాయించినట్టు మంత్రి తెలియజేసారు,

కొరియాలో భారీవర్షం కురిసి 353 మంది మృతి

సియోల్, ఆగస్టు 21 (రాయిటర్)

మధ్య కొరియాలో తీవ్ర వర్షాలవల్ల వరదలవల్ల కూలిపోయిన శిథిలాలను ఎత్తివేయడానికి విధ్వంసమైన ప్రాంతాలలో సహాయకచర్యలకుగాను దాదాపు ఐదు లక్షలమంది అధికారులు, సైనికులు విద్యార్థులను నియమించారు

కొండచరియ కూలిపడిన ప్రాంతాలలో మట్టిని తోడివేస్తున్నారు కొండచరియలు కూలడం వల్ల 202 మంది మృతిచెందారు

ప్రభుత్వ అంచనాల ప్రకారం మొత్తం ఒక్కరోజు వర్షానికి 353 మంది మృతి చెందినట్టు తెలుస్తున్నది అయితే చాలా ఎక్కువ మంది మృతి చెందినట్టు స్థానిక వార్తలు తెలియజేస్తున్నవి

విశాఖపట్నంలో కవి సమ్మేళనాలు

(ఆంధ్రభూమి విలేకరి)

విశాఖపట్నం ఆగస్టు 21

విశాఖపట్నం పోర్టుఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో శ్రీ అంగర వెంకటకృష్ణారావు అధ్యక్షతన ఈనెల 16న గురజాడ కళామందిరంలో 16వ తేదీన విధాన పరిషత్ సభ్యుడు శ్రీ గణపతిరాజు అచ్యుత రామరాజు అధ్యక్షతన "విశాఖ సాహితి" స్వాతంత్ర్య రజతోత్సవ సందర్భంగా కవి సమ్మేళనాలు జరిగినవి

అంగర వెంకట కృష్ణారావు వసంతరావు రామకృష్ణారావు వీ వి సీతారామమూర్తి, కాకర్ల హరినాథ్, 'చక్రవర్తి', 'శివాజి', విజయవర్మ, ద్విభాష్యం రాజేశ్వరరావు పుట్టా పరమేశ్వరరావు, ముదగడ సూర్యప్రకాశరావు, మండలీక వెంకటేశ్వర్లు, కాసారపు జాతారావు, దేవరకొండ దుర్గాప్రసాదరావు, యస్వీ రమణమూర్తి వి. వి రామయ్య, కాశీరాజు పిరరాఘవరావు, పోలవరపు శ్రీహరిరావు, శివల జగన్నాథరావు, యల్ రాంబాబు, 'మహేంద్ర' మల్లాప్రగడ రామారావు, . బాలి సాంబశివరావు, 'మిత్రశ్రీ', కాశీ విశ్వనాథం, గండికోట బ్రహ్మాజీరావు పాల్గొన్నారు.

గ్రంథాలయాధికారిని బదలీ చేయడంపై లోక్‌సభలో ప్రశ్న

న్యూఢిల్లీ, ఆగస్టు 20 (యు ఎన్.ఐ.)

శ్రీచిత్తరంజన్ బందోపాధ్యాయను నేషనల్ లైబ్రరీనుండి సెంట్రల్ రిఫరెన్స్ లైబ్రరికి బదలీ చేయడం ఆయనను "శిక్షించడానికి కాదని", "ఆయనను అక్కడి నుండి గౌరవహీనంగా తొలగించడంకూడా కాద"ని కేంద్ర విద్యామంత్రి శ్రీనూరుల్ హసన్ నేడు లోక్‌సభలో చెప్పారు

"నటివ సారస్వతకోశం"గా ఖ్యాతి గడించిన శ్రీ బందోపాధ్యాయను నేషనల్ లైబ్రరీనుండి బదలీ చేయడం గురించి శ్రీ నమల్‌గుహా అడిగిన ప్రశ్నకు సమాధానమీస్తూ శ్రీ హసన్ పై విధంగా చెప్పారు

ఆధునిక విద్యావిధానంలో "రిఫరెన్స్" చూసుకోవడం అత్యంత ప్రధానమైన విషయమనీ, సరైన 'రిఫరెన్స్' సౌకర్యాలు లేక అనేక విశ్వవిద్యాలయాలు బాధపడుతున్నాయనీ శ్రీ నూరుల్‌హసన్ చెప్పారు

నక్సలైట్ల నుండి ట్రాన్స్‌మీటర్ స్వాధీనం

కలకత్తా, ఆగస్టు 21 (పి టి ఐ.)

నక్సలైట్లకు చెందిన ఒక శక్తివంతమైన ట్రాన్స్‌మీటర్‌ను, ఒక ముద్రణాలయాన్ని పోలీసులు నేడు స్వాధీనం చేసుకున్నారు

ఈ ట్రాన్స్‌మీటరు పెద్ద రూపంలో ఉన్నది దీనిలోని పరికరాలన్నీ సరిగా ఉన్నాయి. తూర్పు కలకత్తాలోని హనీ కైల ప్రాంతంలోగల హల్దిప్రాంలో ఒక ఇంటినుండి ఈ ట్రాన్స్‌మీటరును స్వాధీనం చేసుకున్నారు. భాగాలను ఊడదీసివేసిన మరొక ట్రాన్స్‌మీటరును కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

ఇద్దరు నక్సలైట్లను ఈ సందర్భంలో అరెస్టు చేసామని రహస్యంగా వర్తమానాలు పంపేందుకు ఈ ట్రాన్స్‌మీటర్లను ఉపయోగించినట్టు వారు అంగీకరించారని పోలీసు కమిషనర్ శ్రీ చక్రవర్తి తెలిపారు.

ముద్రణాలయాన్ని నగరం ఈశాన్య ప్రాంతంలో స్వాధీనం చేసుకున్నారు.

నక్సలైట్ల ప్రతికలను, రాయబులు వార్ రచనలను ఈ ముద్రణాలయంలో అచ్చువేసేవారని ఆయన చెప్పారు ముద్రణాలయంలో ముగ్గురిని అరెస్టు చేసారు.

'నవ్య కళాసాగర్' ఏర్పాటు

హైదరాబాద్, ఆగస్టు 21

అఖిలభారత తెలుగు రచయితలసంఘం కార్యదర్శి శ్రీపోతుకూచి సాంబశివరావు అధ్యక్షతలో నవ్యకళాసాగర్ అను సాంస్కృతిక సంఘము సంజీవరెడ్డినగర్‌లో ఆగస్టు 18వ తేదీన స్థాపించబడినది

గౌరవ అధ్యక్షులు; శ్రీ పోతుకూచి సాంబశివరావు అధ్యక్షులు: శ్రీ ముప్పాళ్ళ పూర్ణచంద్రరావు ఉపాధ్యక్షులు; శ్రీ వి. పార్థసారథి కార్యదర్శి: శ్రీ కె. త్రిష్టారెడ్డి ఉపకార్యదర్శులు; (కళ) శ్రీ సి హెచ్. యస్ వి డి శర్మ (సాహిత్యం) శ్రీ ఎ. కుటుంబరావు కోశాధికారి: శ్రీ యం వి నాగేశ్వరరావు

దీనదయాళ్ ఉపాధ్యాయ పరిశోధనా సంస్థకు ప్రారంభోత్సవం

న్యూఢిల్లీ, ఆగస్టు 21

జనసంఘ్ మాజీ అధ్యక్షుడు కీర్తిశేషులు శ్రీ దీనదయాళ్ ఉపాధ్యాయ పేరుతో ఏర్పాటు చేసిన రిసెర్చి సంస్థను ఆర్.ఎస్.ఎస్. నాయకుడు శ్రీ ఎమ్. ఎస్. గోల్వాల్కర్ నేడు ప్రారంభోత్సవం చేసారు

భారత సంస్కృతి విలువలు ఆధారంగా సామిక ఆర్థిక రాజకీయ వ్యవస్థను రూపొందించే విషయంలో ఈ సంస్థపరిశోధన చేసారు.

పోరమళ్ళలో పాఠశాల గదుల నిర్మాణానికి విరాళాల సేకరణ

పోరమళ్ళ, ఆగస్టు 21

విద్యాకమిటి అధ్యక్షులు శ్రీ తిరుమల రావు అధ్యక్షతన పురప్రముఖులు 15వ తేదీన సమావేశమై 1972-73 కొరకు విద్యాభివృద్ధికొరకు పాఠశాలలో మూడు గదులు నిర్మించడానికిగాను అప్పటికప్పుడే దాదాపు వెయ్యిరూపాయల విరాళం పోగు చేసి ఇంకా రెండువేలరూపాయలు వసూలు చేసి మాసములోగానే మూడు గదులు నిర్మించాలని తీర్మానించారు

అధ్యక్షులుగా: శ్రీ డి తిర్మల్‌రావు మధ్యాహ్నభోజన కమిటీఅధ్యక్షులుగా: శ్రీ డి వి తిర్మల్‌రావు, పోషకుల కమిటి అధ్యక్షులుగా: శ్రీ వెంకట్ రెడ్డి, కార్యదర్శిగా: ప్రధానోపాధ్యాయులు వీరశ్రీవ ముగా ఎన్నుకోబడ్డారు

27 న రాకినాడలో అసిస్టెంట్ సివిల్ సర్జన్ల సమ్మేళనం

కాకినాడ ఆగస్టు 21

రాష్ట్ర సివిల్ అసిస్టెంట్ సర్జన్ల పాంతీయ సమ్మేళనం యీ నెల 27 వ తేదీన ఇక్కడ రంగరాయ మెడికల్ కాలేజీలో జరుగుతుంది.

రాష్ట్ర ఆరోగ్య మంత్రి శ్రీ అనగాని భగవంతరావు ఈసమ్మేళనానికి పారంభోత్సవం చేసారు వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ ఇబ్రహీం అలీ అన్సారీ యీ ఉత్సవానికి అధ్యక్షత వహిస్తారు

ఆరోగ్య, వైద్య, మున్సిపల్ పరిపాలన శాఖల కార్యదర్శి శ్రీ వి ఆర్ కె శాస్త్రి, మెడికల్ సర్వీసెస్ డైరెక్టర్ డాక్టర్ వి. రామచంద్రరావు యీ సమ్మేళనంలో ప్రసంగిస్తారు.

అమ్మకం

వెంటనే అమ్మకానికి సిద్ధంగావున్నవి- పాత వర్మిషర్, ఉపయోగించిన బ్రాకెటీలు, కట్టరీలు, గ్లాస్-వేర్. పాత టిన్స్ అండ్ తిజాచీలు, స్క్రాప్ వస్తువులు మొదలగునవి. నియమకంపైన తనిఖీకి లభిస్తాయి.

సంప్రతించండి : మేనేజర్ : రిట్జ్‌హోటల్

హైదరాబాద్ : ఫోన్ : 38571

ప్రకటన

ప్రభుత్వ ఆయుర్వేద కళాశాల, హైదరాబాద్ మరియు వరంగల్ నుండి యు నిడా మియా డిప్లొమాలేక హైదరాబాద్‌లో ఆయుర్వేదం యూనానిలో 5 1/2 సంవత్సరాల డిగ్రీ కోర్సులో ఎడ్మిషను 5 7/2 సంవత్సరాల. బి ఎ ఎమ్.ఎస్. బి యు.ఎం.ఎస్ డిగ్రీ కోర్సులో మొదటి సంవత్సరం ఎడ్మిషన్‌కు పూర్తిచేసిన కళాశాస్త్రులు తీసుకొనుటకు ఆఖరు తేదీ 30-8-72 వరకు పొడిగించడమైనది.

ఇతర వివరాలు, ప్రాస్పెక్టసులకు దిగువ తెల్పిన వారిని సంప్రదించవచ్చును.

బి. శివచంద్ర

డైరెక్టర్

ఇండియన్ మెడ

రహత్

22, 23, 24 తారీఖులు
ఉదయం 11-30 గం

నేనే మొనగాణ్ణి

తా:-ఎన్.టి. రామారావు, షీలా, రాజబాబు
సంధ్యారాణి, రాజనాల, బాలయ్య
శ్రీ బి. విద్యుత్ తరగతి 60 పై.

5వ సంయుక్త వారం

రోజూ 3ఆటలు: 2-30, 6-00, 9-30

నీతి నిజాయితి



బసంత్ అలంకార్
లక్ష్మి సుందర్
వరంగల్ ఖమ్మం
అడ్వాన్సుబుకింగ్ థియేటర్లో ఉ: 11-00 నుండి 1-00 గంట సా: 4-00 నుండి 7-00 గంటలు అలంకార్: ఆటలవేళల్లో

సుదర్శన్
ఎయిర్ కూల్డ్

ప్రత్యేకంగా ఉదయం ఆటలు
నేడు, రేపు, మరియు గురువారం
రోజూ ఉ॥ 11-15 గంటలకు

భార్యా భర్తలు

నరసింహ, జంటి అలుగు
నాగేశ్వరరావు, కృష్ణకుమారి రేలంగి
స్త్రీలకు ప్రత్యేక వరిమితి పోకర్యం కలదు
60 పైసలు

నేడే చూడండి

రతిశంకర్ పిక్చర్స్ వా
మేనకోడలు
నిర్మాత: వైద్యుల్ చౌదరి
దర్శకత్వం: జి.ఎస్.నారాయణ

బాలాజీ చిత్రమందిర్
హైదరాబాద్
సత్య-అల్వాల్
రోజూ 2-30, 6-00, 9-30
శ్రీనివాస్-రామచంద్రాపురం
నాగేశ్వర్-కాత్తగూడెం

బాలాజీ-ముషీరాబాద్ అప్సర-లాల్‌దర్వాజ
ఉదయం 11-00 గం ఉదయం 11-30 గం.
22, 23, 24 తారీఖులు
మొదటిసారి ఉదయం ఆటలు

అమ్మ కోసం

తా॥ కృష్ణ, విజయనిర్మల, కృష్ణంరాజు, దేవి, అంజలి, గుమ్మడి, జాగర్లమూడి

విజయవంతమైన 15వ సంయుక్త వారం
రోజూ 3 ఆటలు: 2-30, 6-15, 9-30

నేడే చూడండి!

కోడలు పిల్ల

నిర్మాత: ఎమ్.మల్లికార్జునరావు
దర్శకత్వం: పి.నారాయణరావు
లక్ష్మీ థియేటర్ కథ

సెలెక్ట్ అశోక్ రమేష్
బొల్లారం మహబూబ్‌నగర్ నిజామాబాద్

విజయవంతమైన 7వ సంయుక్త వారం
రోజూ 3 ఆటలు 3-00, 6-30 9-30

సూర్యా! ఇంతకాలంగా నీకోసమే పెదుకుతున్నాను
దాంతో పడుచుపిల్ల నాకళ్ళని ఎట్టిపోయించేశావో ఐపుచే
శ్రీరామ పిక్చర్స్ బంధించి నిజం నిరూపిస్తా!



వెంకటేశ చిత్రాణి
ఎమెర్ కందిపర్తు, హైదరాబాద్ సికింద్రాబాద్
రాజరాజేశ్వరి-వరంగల్ అశోక్-నిజామాబాద్

18వ సంయుక్త వారం
ఆటల సమయాలు: 2-30 6-00, 9-30

ప్రభాత్-హైదరాబాద్
దుర్గ వరంగల్ వెంకటేశ సంగారెడ్డి
కృష్ణమహల్ భాస్కర్
భాగ్యనగర్ నల్గొండ
ఎదురి మార్పు కొత్తగూడెం

నేడే చూడండి

సుభాషిణి ఆర్ట్ పిక్చర్స్:
వింత దంపతులు



సంగమ్ కమల్
రోజూ; 2-30, 6-00, 9-30
రీగల్
3-00, 6-30, 9-30
రాజేశ్వర్
2-30, 6-00, 9-30
శ్రీనివాసమహల్-ఖమ్మం

అడ్వాన్సు బుకింగ్
దిల్షాద్: ఉ: 11-00 నుండి 1-00 గంట మినర్వా: ఆటల వేళల్లో.
శ్యామ్: ఉ: 11-00 నుండి 1-00 గంట ఆటల వేళల్లో
సుధ: ఉ: 11-00 నుండి 1-00 గంట సా: 4-00 నుండి 6-00గంటలు
25.8-72 తేదీ శుక్రవారం
ఉ: 11.30 గంటలకు గొప్ప విడుదల
బే-ఇమాన్ (మనోజ్‌కుమార్)
హైదరాబాదుకు వస్తున్నాడు
ఫిల్మ్‌నగర్ సమర్పించు

'బే - ఇమాన్'

(ఈస్ట్‌మన్‌కలర్)
నిర్మాత, దర్శకుడు:
సోహన్‌లాల్ కన్వర్
సంగీతం:
శంకర్-జైకిషన్
మనోజ్‌కుమార్, రాఖీ, వాణిశ్రీ
కన్నడలు, ప్రేమనాథ్, ప్రేమ్‌నాథ్
ఆగస్టు 25 నుండి 27 వరకు రోజూ 4ఆటలు: ఉ॥11-30 సా॥3-00 6-15, 9-30
దిల్షాద్ శ్యామ్
సుధ మినర్వా

ఆగస్టు 31 వరకు 8వ వారం దిల్షాద్‌లో రోజూ 4 ఆటలు:
ఉ: 11-30, 3-00, 6-15, 9-30
—దిల్షాద్‌రిలీజ్

దీపక్

5వ వారం
రోజూ ఉ: 11-30 ఆట

డాక్టర్ చక్రవర్తి

నాగేశ్వరరావు, సావిత్రి, కృష్ణకుమారి.

కమల్-హైదరాబాద్
22 23. 24 తారీఖులు
ఉదయం 11-15 గం.

రౌడీలకు రౌడీలు

తా: రామకృష్ణ, జ్యోతిలక్ష్మి, విజయలలిత
సత్యనారాయణ.

28వ వారం
కమల్ అమోహన్ వారి

పాకీజా

(తుస్టమనికలర్-సినిమాస్కోప్)
సంగీతం: కె. వి గులామ్‌మహమద్
అశోక్‌కుమార్, మీనాకుమారి,
రాజ్‌కుమార్, వీణా
ఆటల సమయాలు: 2-45 6-15, 9-30

లత

5వ సంయుక్త వారం
ఫిల్మ్స్ అండ్ టెలివిజన్ ఇన్‌స్టిట్యూట్

జై జవాన్ జై కిసాన్

తా: జయబాదురి, అనిల్‌దావన్, రేష్మి
రోజూ 3 ఆటలు 3-30, 6-30 9-30
స్కైలైన్ శ్రీసాయ్
రవీంద్రకుమార్ బబిత విశాఖ 2 రీళ్ళు
మరియు కతి ఆఫ్ బార్ కల్
ప్రేమియర్ షో ప్రదర్శించబడుతున్నది

నేడే చూడండి

ఎన్.టి రామారావు, కాంతారావు, సావిత్రి
దేవిక, రాజశ్రీ పద్మనాభం
అప్సర-లాల్‌దర్వాజ
రోజూ: 2-30, 6-15, 9-30

8వ సంయుక్త వారం
వీనస్ పిక్చర్స్ సమర్పించు
ఒలింపిక్ పిక్చర్స్

అప్నా దేశ్

(ఈస్ట్‌మన్‌కలర్)



సంగీతం: ఆర్. డి. బర్మన్
రాజేష్‌ఖన్నా, ముంతాజ్, ఓంప్రకాష్
జగదీష్, మదన్‌పురి, తన్వయలాల్
ఆటల సమయాలు: 2-30, 6-00 9-30
విశ్రాంతి సంగీత్

'భారతదేశ ప్రతిష్ఠను ఇనుమడింపజేసిన సిమ్లా ఒప్పందం'

సోషలిస్టు ఫోరం కన్వీనర్ ఎస్. కె. సిన్హా అభిప్రాయం

హైదరాబాద్, ఆగస్టు 21 (పి టి ఐ)

సిమ్లా ఒప్పందం ప్రపంచ దేశాల దృష్టిలో భారతదేశ ప్రతిష్ఠను ఇనుమడింపజేసినదని పార్లమెంటు సభ్యుడు, సోషలిస్టు ఫోరమ్ కన్వీనరు శ్రీ ఎస్. కె. సిన్హా నిన్న ఇక్కడ అన్నారు.

పాక్ ఆర్మీకుడు భుట్టోను చర్చలకు ఒప్పించడంద్వారా ప్రధాని శ్రీమతిఇందిర సోషలిస్టు సిద్ధాంతాలను నిగ్గుతేలేసారని ఆయన సోషలిస్టు ఫోరమ్ నగర శాఖలో ప్రసంగిస్తూ అన్నారు.

భుట్టో గనుక సిమ్లా ఒప్పందానికి కట్టుబడకుండే శాంతియుత సహజీవనం సుసాధ్యమేనని ఆయన అన్నారు.

సిమ్లా ఒప్పందానికి వ్యతిరేకంగా జరుగుతున్న ప్రదర్శనపట్ల యువకులు జాగరూకతగా ఉండాలని సమావేశానికి అధ్యక్షత వహించిన శ్రీ ఎస్ రహమత్‌అలీ అన్నారు.

హుజూరాబాద్‌లో రెడ్‌క్రాస్ సొసైటీ భవన ప్రారంభోత్సవం

(ఆంధ్రభూమి విలేకరి)

హుజూరాబాద్, ఆగస్టు 21

కరీంనగర్ జిల్లా హుజూరాబాద్‌లో 22 వేల రూపాయల వ్యయంతో నిర్మించిన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ భవనానికి ఇటీవల జిల్లాకలెక్టర్ శ్రీ ఎస్.వి సుబ్రహ్మణ్యన్ ప్రారంభోత్సవం చేసారు.

తక్కువ వ్యవధిలో భవన నిర్మాణం పూర్తి చేసినందుకు జిల్లా రెవెన్యూ అధికారి, రెవెన్యూ డివిజనల్ అధికారి, హుజూరాబాద్ తహసీల్దార్ ప్రభృతులను కృషిని ప్రారంభోపన్యాసంలో జిల్లాకలెక్టర్ శ్రీ సుబ్రహ్మణ్యన్ అభినందించారు హుజూరాబాద్‌లోని రెడ్ క్రాస్ సొసైటీలాగ జిల్లాలోని ఇతర శాఖలకు మార్గదర్శనం కావాలని ఆయన తమ అభిప్రాయం వ్యక్తపరిచారు

రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీ హనుమంతరెడ్డి కరీంనగర్‌శాఖ అధ్యక్షుడు శ్రీ కె సత్యనారాయణ మొదలైన వారు పసంగించారు.

సొసైటీశాఖ సాధించిన ప్రగతిని తహసీల్దార్, సొసైటీ కార్యదర్శి శ్రీ వి. దయాకర్‌రావు సమర్పించిన నివేదికలో వివరించారు.

నాటకరచన తరగతులు ప్రారంభం

హైదరాబాద్ ఆగస్టు 21

ఆంధ్రవిశ్వసాహితి నిర్వహించే నాటకరచన తరగతులను వై ఎం సి ఎలో మార్కెటింగ్‌శాఖమంత్రి శ్రీ డి మునిస్వామి ప్రారంభోత్సవం చేశారు చేసేశాఖ డైరెక్టర్ శ్రీ మాలకొండయ్య అధ్యక్షతవహించారు.

ఈ సందర్భంలో జరిగిన వీరపాత్రధారిణి యం హోటిలో దుర్యోధన పాత్రధారి శ్రీ పి రాజగోపాలరావుకు 116 రూపాయల బహుమతులు, దొంగసాధు పాత్రధారి శ్రీ కరదర్‌రావుకు 68 రూపాయల ద్వితీయబహుమతి, గిరీశంపాత్రధారి శ్రీ యస్ విడి శర్మకు ప్రోత్సాహక బహుమతి ఇచ్చారు శ్రీ బాలముకుందరెడి బహుమతి ప్రదానం చేశారు శ్రీ రామ్‌సింగ్ అగర్వాలీ విశాఖపట్నం

కొంరెడ్డిపల్లిలో విద్యుచ్ఛక్తి సరఫరాకై ప్రభుత్వానికి విజ్ఞప్తి

వర్గ, ఆగస్టు 21

వర్గ పంచాయితీసమితికి చెందిన కొంరెడ్డిపల్లి గ్రామంలో ఇటీవల ప్రాథమిక పాఠశాల భవనానికి సమితి అధ్యక్షుడు శ్రీ కె. జగన్మోహన్‌రెడ్డి ప్రారంభోత్సవం చేసారు.

శాసన సభ్యుడు శ్రీ కె రాంరెడ్డి మంజూరయిన శాఖాలయ భవనానికి ప్రారంభోత్సవం చేసారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి సమితి అధ్యక్షుడు శ్రీ కె జగన్మోహన్‌రెడ్డి అధ్యక్షత వహించారు

అంతకుముందు గ్రామ సర్పంచ్ శ్రీ అనంతరెడ్డి అతిథులకు స్వాగతం చెప్పారు గ్రామానికి విద్యుచ్ఛక్తి సరఫరా ఏర్పాట్లు చేయాలనీ, కరువు పరిస్థితులలో చిక్కుకున్న గ్రామ ప్రజలకు సహాయసహకారాలు కలుగజేయాలని గ్రామసర్పంచ్ శ్రీ అనంతరెడ్డి కడివి వినిపించిన వారిక నివేదికలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు

పాత దుకాణాలు ప్రారంభించి కరువు పరిస్థితులను ఎదుర్కొనేందుకు పనులు చేయిస్తున్నట్లు అధ్యక్షోపన్యాసంలో శ్రీ జగన్మోహన్‌రెడ్డి పలికినారు

సొసైటీకసంబంధించిన 40 మంది వారి జనులకు గృహనిర్మాణ సహాయానికై మంజూరుచేసిన మొత్తాన్ని శాసనసభ్యుడు శ్రీ కె కొంరెడ్డి పంచిపెట్టారు, సమావేశంలో పి డి డి శ్రీ శివకుమార్ మధుర్ పాల్గొన్నారు.

కరువు నివారణ పరిస్థితులను ఎదుర్కొనేందుకై ప్రతి గ్రామానికి గ్రామస్థులకు ఉద్యోగం లభించేవిధంగా పని చేసిన శాసనసభ్యుడు శ్రీ కిషన్‌కుమార్ మధుర్ కోరారు

గ్రామసర్పంచ్ శ్రీ అనంతరెడ్డి వందన సమర్పణచేసారు.

ఆతర్వాత వర్గపంచాయితీ సమితిలోని కొన్ని గ్రామాలను సమితి అధ్యక్షుడు శ్రీ జగన్మోహన్‌రెడ్డి సందర్శించారు పి డి డి సమితి సిబ్బంది ఆయన వెంటఉన్నారు.

Prabhat

ఆగస్టు 18 నుండి 24 వరకు

దొంగరాముడు

ఎ. నాగేశ్వరరావు సావిత్రి. జగ్గయ్య
జమున రేలంగి

సాగర్-హైదరాబాద్

రోజూ ఉదయం 10-30 ఆట

చందమామ ఫిల్మ్స్

దొరికితే దొంగలు

ఎన్ టి. రామారావు, జమున. రాజనాల

ప్రకాష్-మంగళ్‌హాట్
22 23, 24 తారీఖులు
ఉదయం 11-30 గంటలకు

దొంగల్లో దొర

నోబుల్-మలేపల్లి
22, 23, 24 తారీఖులు
ఉదయం 12-00 గం.
పెళ్ళికాని పిల్లలు

సుధ-లాలిబండ
22, 23. 24 తారీఖులు
ఉదయం 11-30 గంటలకు

వరలక్ష్మీవ్రతం

తా:-శాంతారావు, కృష్ణకుమారి. రాజనాల

ప్రైవేటుగా పరీక్షకువెళ్ళండి

7వ తరగతి కామన్ పరీక్ష 73
ఎస్. ఎస్. సి 73

ఆర్థికగల బాల బాలికలు తమకు వర్తించే తరగతులకు:

బాచ్ వేళలు:
ఉ॥ 7-00 నుండి 9-00 గంటలు
ఉ॥ 10-00 నుండి 1-00 గంట
సా॥ 2-00 నుండి 5-00 గంటలు
సా॥ 6-30 నుండి 9-00 గంటలు
రా॥ 10-30 నుండి 00-30 గంటలు

వివరాలకు సంప్రదించండి:
నేషనల్ ఎడ్యుకేషన్ సెంటర్
బాటాకంపెని ప్రక్కన మేడపైన
చిక్కడపల్లి మెయిన్‌రోడ్
హైదరాబాద్-20

శ్రీరామచంద్ర జూనియర్ కాలేజి

(తిలింగ విద్యాసమితివారిచే నిర్వహణ)

న్యూ నల్లకుంట, హైదరాబాద్-44

జూనియర్ ఇంటర్మీడియట్ (ఆర్ట్స్, సైన్సు, కామర్సు)లో చేరదలచినవారి నుంచి దరఖాస్తులు తీసుకోబడును దరఖాస్తు ఫారాలను శ్రీరామాలయం ఆవరణ, న్యూ నల్లకుంట, హైదరాబాద్-44 చిరునామాలోవున్న కాలేజి కార్యాలయం నుంచి ఉదయం 10 మొదలు 4 గంటలమధ్య హిందీ ఆర్ట్స్ కాలేజి, యూనివర్సిటి రోడ్‌లో వున్న కార్యాలయంనుంచి మ. 4-30 నుంచి 6-30 గంటలమధ్య అన్ని రోజులలో పొందవచ్చును

ప్రతిభావంతులైన పేద విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లను మేనేజిమెంటు ఇస్తుంది.

సెక్రెటరీ

హైదరాబాదు పిలుపు

కవిరాజ్ పండిత్ దుర్గాదత్ శర్మ

వైద్య వాచస్పతిని సంప్రదించండి:
గుండె నొప్పి, ఇన్‌శానిటీ, విస్తులా, నరములబలహీనత, హిస్టీరియా ఆస్తమా, మలబద్ధకం, చక్కెర వ్యాధి, పైల్స్, రక్తం చెడిపోవుట, లుకోడెర్మ, సినస్ వ్యాధులకు మరియు ఇతర అనేక దీర్ఘవ్యాధులకు.

హైదరాబాద్:
ఆగష్టు 26, 27తేదీలు ఉదయం 7-30 నుండి 1-00గంట సా: 4.00 నుండి 7-00 గంటల వరకు
తాజ్‌మహల్ హోటల్, కింగ్‌కోఠిరోడ్. ఫోన్: 40181
పైనపేర్కొన్న కార్యక్రమాన్ని గమనించి, వారి అనుభవవంతమైన వైద్యసలహాను పొందండి: కార్యక్రమం తప్పకుండుటకు వీరు విమానంలో ప్రయాణం చేసెదరు

KALPA PHARMACY
Navratna Chowk, JULLUNDUR CITY, (Punjab)
Grams: KALPAPHAR, Phone: 2401

శాలోఫెన్ బాధానివారిణి మాత్రలు

అమృతాంజన్ లిమిటెడ్ వారి తయారింపు

తలనొప్పి, ఫ్లూను వెంటనే నిలిపివేయండి!
పంటినొప్పి, ఒళ్లునొప్పులని కూడా వెంటనే పోగొట్టండి!
బజారులోకి తాజాగా వచ్చిన శాలోఫెన్ మాత్రలలోని ఔషధాలు డాక్టర్లు సిఫార్సు చేసేవే.
శాలోఫెన్ ఉన్నంతవరకు బాధ ఉండదు.



FDSAS-1809 TR

దురుసుగా కార్లు నడిపే డ్రైవర్లు చెప్పుచున్నారు మైఫోన్ ధృఢమైన టైర్



FOCUS G-6 A TL(R)

ఎక్కువసేపు సరిక కోసం, అధిక సురక్ష మరియు ఎక్కువ రీసైకిల్ చేయుటకు, గరిష్ట అవకాశం కోసం మూడంతల బలిష్టమైన నిర్మాణం.

ఫైర్‌స్టోన్

ఫైర్‌స్టోన్ మీ సమీపమునగల ఫైర్‌స్టోన్ రీటెయిల్ షాపే చూడండి.

విపారసు చేయబడిన ఫైర్‌స్టోన్ ప్యాసెంజర్ కారు టైర్ చిల్లర ధరలు.

అంబాసడర్ 5.90-15 నెలపు నలుపు 6 పిలీర్ రూ. 178-06, 5.90-15 నలుపు 6 పిలీర్ రూ. 158-12 అంబాసిడా లాక్స్ ప్రైవర్ 5.90-15 నలుపు 6 పిలీర్ రూ. 173.98 అపియట్ 5.20-14 నెలపు నలుపు 6 పిలీర్ రూ. 152-82 స్టాండర్డ్ 5.60-13 నెలపు నలుపు 6 పిలీర్ రూ. 167-47; 5.20-13 నెలపు నలుపు 6 పిలీర్ రూ. 152-77 విత్తిన్ ఎస్ 6.00-16 ఆటో 6 పిలీర్ రూ.225-00 (స్థానిక పన్నులు అదనం)

12వ సంయుక్త వారం

రోజూ 2-15, 6-00, 9-30

సుదర్శన్ ప్యారడైజ్

విజయవంతమైన 38వ సంయుక్తవారం

రోజూ 3 ఆటలు 2-15, 6-00, 9-30



సాగర్-ఆబిడ్స్, హైదరాబాద్

దిగ్విజయమైన 19వ సంయుక్తవారం

రోజూ 3 ఆటలు: 2-30, 6-15, 9.30

శాంతి-ఏయిరీ కూల్డ్, హైదరాబాద్ కృష్ణ-నల్లగొండ

తీరందాజ్-కరీంనగర్

నేడే చూడండి! నేడే చూడండి!!

రోజూ 3 ఆటలు: 2-30, 6-15, 9-30



దీపక్-హైదరాబాద్ అంజలి-సికింద్రాబాద్

ప్రభాత్-ఖమ్మం

Printed by K. R. Pattabhiram B.A. for the Proprietor of the Deccan Chronicle Press 36, Sarojini Devi Road, Secunderabad. Managing Editor & Publisher: K. R. Nandagopal L.M.E.E., Editor: Gora Sastry.

ఢిల్లీ ప్రాంతంలో ఆత్మహత్యల కారణాలపై పరిశోధన

న్యూఢిల్లీ, ఆగస్టు 21 (యు ఎన్ ఐ)

అవివాహితులకన్నా వివాహిత స్త్రీలు ఎక్కువగా ఆత్మహత్యలకు సిద్ధపడినట్లు ఢిల్లీ కేంద్రం ప్రాంతంలో జరిగిన పరిశోధనలు వెల్లడిస్తోంది. పురుషులలో పెండ్లి అయినవారికన్నా కానివారే ఆత్మహత్యలకు సిద్ధపడినట్లు స్పష్టమైంది.

ఢిల్లీ స్కూల్ ఆఫ్ సోషల్ వర్క్‌లో పరిశోధకునిగా పనిచేసే ఆర్. ఎం. వర్మ 849 ఆత్మహత్యలకు సంబంధించిన పోలీసు రికార్డులను పరిశీలించారు. ఇవి 1959 నుండి 1965 మధ్య జరిగినవి. ఆత్మహత్యలు చేసుకున్నవారిలో సాధారణ మూడు వంతుల మంది 15 నుండి 40 సంవత్సరాల వయస్సు కలవారు.

ఆత్మహత్యలు చేసుకున్నవారిలో 359 మంది అనగా 42.05 శాతం 20 నుండి 30 సంవత్సరాల వయస్సువారు.

సంతానం లేకపోవడంగాను ఒంటి తనాన్ని భరించలేకను కొందరు స్త్రీలు ఆత్మహత్యలు చేసుకున్నారు. 139 మంది స్వల్ప సంఘటనలపై ఆత్మహత్యలు చేసుకున్నారు. అవమానాలు భరించలేక తమవారిని ఇతరులు లేపతీసుకొని వెళ్ళడంవల్ల న్యాయసంబంధమైన ఇబ్బందులు, వివాహాలు విఫలమైనందువల్ల ఈ ఆత్మహత్యలు జరిగాయి.

దీర్ఘవ్యాధులవల్ల 150 మంది ఆత్మహత్యలు చేసుకున్నారు. ఇట్టి వారిలో అధిక భాగం 40 సంవత్సరాల పైబడినవయస్సు కలవారు ఉన్నారు.

ఆర్థిక ఇబ్బందులకు తట్టుకొనలేక 64 మంది ఆత్మహత్యలు చేసుకున్నారు.

పురుషులు వివాహం కాగా, రైళ్ళకు అడ్డపడి, ఉరి తీసుకొని రివాల్వర్‌తో కాల్చుకొని, విద్యుత్ ఘాతానికి పాల్పడి, ఎత్తుమీదను డి క్రిందికిదూకి ఆత్మహత్యలు చేసుకుంటే స్త్రీలు బట్టలకు నిప్పంటి, చమురు పోసుకొని బావులలో దూకడం వల్ల ఆత్మహత్యకు తలపడినారు.

ఆత్మహత్యలు చేసుకున్నవారిలో 60 శాతం మంది విద్యాయోగ్యతలు తెలియరాలేదు.

ఆత్మహత్యలు చేసుకున్నవారిలో 68 శాతం పట్టణప్రాంతాల వారున్నారు. ఆత్మహత్య చేసుకున్నవారిలో 80 శాతం హిందువులు 20 శాతం సిక్కులు 2 శాతం ముస్లింలు 1.4 శాతం క్రైస్తవులున్నారు.

ఖమ్మంలో జూనియర్ కాలేజి స్థాపనకై కలెక్టరుకు విజ్ఞప్తి

ఖమ్మం, ఆగస్టు 21 (పి టి ఐ)

ఖమ్మం కళాశాలలో ప్రవేశానికై దరఖాస్తులు పెట్టుకున్న 5 వందల మంది విద్యార్థులకై ఒక జూనియర్ కాలేజీని ప్రారంభించాలని విద్యార్థుల కార్యాచరణ సంఘం జిల్లాకలెక్టరుకు విజ్ఞప్తి చేసింది.

ప్రస్తుతం ఖమ్మంలో ఉన్న ఆర్ట్స్ సైన్స్ కాలేజీకు విద్యార్థులందరికీ ప్రవేశావకాశాన్ని కలుగ జేయలేకపోతున్నదని వారు మెమొరాండంలో తెలియజేశారు.

భారతీయ హరిజన కాంగ్రెస్ నాయకుడు శ్రీ జి సి ఎం స్వామికి ఆయన సంఘసేవకుగాను వి సి సి అధ్యక్షుడు శ్రీ ఇస్మాయిల్ స్వర్ణపతకాన్ని 100 రూపాయల నగదు బహుమతిని అందజేస్తున్న దృశ్యం. ఇందుకు సంబంధించిన సభ 18వ తేదీనాడు బోయిన్‌పల్లి సంజీవయ్యనగర్‌లో జరిగింది.

రజతోత్సవాలకు గుర్తుగా ఐదువేల 'జయంతి గ్రామాల' నిర్మాణం

ప్రతి రాష్ట్ర రాజధానిలో 'భారత భవన్' ఏర్పాటుకు చర్యలు

న్యూఢిల్లీ, ఆగస్టు 21 (యు ఎన్. ఐ)

స్వాతంత్ర్య రజతోత్సవాలసందర్భంగా దేశంలోని ఖాతులలో ఒక్కొక్కటి వంతున మొత్తం ఐదువేల 'జయంతి గ్రామాల'ను నిర్మిస్తారు. ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నాయకత్వానగల రజతోత్సవాల జాతీయ సంఘం దీనికి సంబంధించిన కార్యక్రమానికి తుది మెరుగులు దిద్దినది.

ఒక్కొక్క 'జయంతి గ్రామం'లో కనీసం వంద హరిజన గృహాలు ప్రాథమిక పాఠశాల, మరుగు దొడ్డు నిర్మించబడ్డాక తుండా, మంచినీరు, విద్యుచ్ఛక్తి సరఫరా సదుపాయాలు కల్పిస్తారు.

ఖాతులు, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అమలు జరిగే ఈ పథకానికి అవసరమైన నిధులను కేంద్ర ప్రభుత్వం సమకూరుస్తుంది.

మహాత్మాగాంధి జవాహర్‌లాల్ నెహ్రూ ఉపదేశాలు ఉల్లేఖించిన కీలక పథకాలను ఈ గ్రామాలలో ప్రతిష్ఠ చేస్తారు.

వచ్చే సంవత్సరం ఆగస్టు 14వ తేదీ నాటికల్లా ఈ పథకాన్ని అమలుపరుస్తారు.

చిన్నత్వంలో ఏకత్వం సాధించడానికి వీలుగా రాజధానిలో 'భారత భవన్'ని నిర్మిస్తారు. వివిధ భారతీయభాషలలో వెలువడిన పుస్తకాలతో కూడిన గ్రంథాలయం, యువకళాకారులు, కవులు కలుసుకోవడానికి వీలైన హాలు దీనిలో ఉంటాయి. ఇలాంటి భవనాలను ప్రతిరాష్ట్ర రాజధానిలోను, కేంద్రపాలిత ప్రాంతాలలోనూ నిర్మిస్తారు. పుస్తకాలేకాకుండా వీటిలో చిత్రాలు రాయాచిత్రాలు, గ్రామఫోను రికార్డులు కూడా ఉంటాయి.

వివిధ ప్రాంతాల సంగీతానికి సంబంధించిన రికార్డులను ఆకాశవాణివారు సేకరించారు. వీలింగ్ దివిజన్‌వారు కూడా వీడియో చిత్రాలను అందజేశారు.

సాహిత్య అకాడమి, నేషనల్ బుక్ ట్రస్ట్, లలితకళాఅకాడమీ, సి.ఎస్.ఐ.ఆర్, ఐ.సి.ఎ.ఆర్. వంటి కేంద్ర సంస్థలుకూడా వీటికి తమ ప్రచురణలను బహూకరిస్తాయి.

యూనివర్సిటీ గ్రాంట్ల సంఘం సహాయానికై రిటైర్డ్ టీచర్ల ఎంపిక

న్యూఢిల్లీ, ఆగస్టు 21

విశ్వవిద్యాలయ గ్రాంట్ల సంఘం పదవీ విరమణ చేసిన అధ్యాపకుల అనుభవం, పరిజ్ఞానం విద్యాబోధన, పరిశోధన రంగాలలో వినియోగం అయ్యేలా చెయ్యడానికి ఉద్దేశించిన పథకం కింద 22 గురు అధ్యాపకులను ఎన్నిక చేసింది. వీరికి పాలుకు (1972-73) లో 6 000 రూపాయిల చొప్పున ప్రతిఫలం. వారు నిర్వహించే కృషికి సంబంధించి అయ్యే ఖర్చులు భరించడానికి మరో వెయ్యి రూపాయిలు ఇస్తారు. వీరిలో ఉస్మానియా విశ్వవిద్యాలయానికి చెందిన డా రామనిరంజన్ పాండే (హిందీ) గుంటూరులోని ఆంధ్ర విశ్వవిద్యాలయం తాలూకు పట్టభద్రదానం తరగతుల నిర్వహణ కేంద్రానికి చెందిన శ్రీ ఓ ఎస్ శాస్త్రి (తెలుగు) ఆంధ్ర విశ్వవిద్యాలయానికి చెందిన డా జి వెంకటేశ్వరరావు (వృషశాస్త్రం) కూడా ఉన్నారు.

ఎగ్జిబిషన్ క్లబ్‌లో పాశ్చాత్య కృష్ణభక్తుల బృందం భజనలు

హైదరాబాద్, ఆగస్టు 21 (పి టి ఐ)

విదేశాలలో కృష్ణభక్తిని ప్రచారం చేస్తున్నవర్గం నేటినుండి ఎగ్జిబిషన్ క్లబ్‌లో భజనలు, సంగీతాలు, చలనచిత్ర ప్రదర్శనలు జరుపుతున్నారు. ఈ కార్యక్రమాలు ఈ నెల 22వ తేదీవరకు సాగుతాయి. కార్యక్రమం ప్రతిరోజు సాయంత్రం 6 గంటలకు ప్రారంభమవుతుంది.

22వ తేదీన వీరు చార్మినార్‌నుండి ఎగ్జిబిషన్ మైదానంవరకు ఊరేగింపుతో వస్తారు.

28, 29వ తేదీలలో ఉస్మానియా కామర్స్ ఎమ్.లిట్ పరీక్షలు

హైదరాబాద్, ఆగస్టు 21

1971వ సంవత్సరంలో కామర్స్ ఎమ్ లిట్‌లో చేరిన విద్యార్థుల పరీక్షలు ఈ నెల 28 29 తేదీలలో జరుగుతాయని ఉస్మానియా విశ్వవిద్యాలయ పరీక్షల కంట్రోలర్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ విద్యార్థులు తమ హాల్‌టికెట్టు విశ్వ విద్యాలయ కామర్స్ విభాగంనుండి పొందవచ్చు.

చైనా ప్రస్తుత జనాభా 70 కోట్లు

పెకింగ్, ఆగస్టు 21 (యు.ఎన్ ఐ)

ప్రపంచంలో అత్యధిక జనసమ్మర్దం గల చైనా జనాభా 69 కోట 76 లక్షలు.

పెకింగ్‌లో ఈ మధ్య అధికారికంగా పచరించిన ఒక అటాస్‌లో ఈవివరం లిపివట్టు డి పి ఎ వార్తా సంస్థ ఉదహరించినది.

తైవాన్‌తోసహా మొత్తం 30 రాష్ట్రాలలో జపాన్ జనాభా అధికంగా (ఆరుకోట్ల 80 లక్షలు) ఉంది.

పెకింగ్ జనాభా 75 లక్షలు. చైనాలో అతి పెద్ద పట్టణమైన షాంగాయ్ జనాభా కోటి ఎనిమిది లక్షలు.

చైనా జనాభా విషయంలో విదేశాల అంచనాలకంటే ఇవి తక్కువగా ఉన్నాయి.

కలుగ

22 23,24 తారీఖులు
ఉదయం 11-30 గం
కాళహస్తిమాహాత్మ్యం
తా: మిలటి, రాజమహేంద్ర ఉపేంద్ర పణి, పద్మనాభం, లింగమూర్తి ఎ.వి సుబ్బారావు

సంగం-ఎయిర్ కండిషన్డు
హైదరాబాద్
22, 23, 24 తారీఖులు
ఉదయం 11-30 గం.
అప్పుచేసి పప్పుకూడు
తా -ఎస్ టి రామారావు, అమున, సావిత్రి, జగ్గయ్య, గిరిజ రేలంగి, ఎస్ వి రంగారావు
రేటు: కూ. 2-10, 1-60, 1-10, 0-60
స్త్రీలకు ప్రత్యేక తరగతి 60 పై

శుక్రవారం 25వ తేదీన గొప్ప విడుదల
ఉదయం ఆటతో ప్రారంభం
శుక్ర, శని, ఆదివారములలో రోజూ 4 ఆటలు:



దీపక్ హైదరాబాద్ రీగల్ ఖైరతాబాద్ అంజలి సికింద్రాబాద్

వెంకటలక్ష్మి-ఖమ్మం రామా-వరంగల్

శనివారం 26వ తేదీ బ్రహ్మాండమైన విడుదల
ఉదయం 11 గంటల ఆటతో ప్రారంభం
శని, ఆదివారములు రోజూ 4 ఆటలు: ఉ॥ 11-00, 2-30, 6-00 9-30



సాగర్-ఆబిడ్స్, హైదరాబాద్ కమల్-హైదరాబాద్ చిత్రాంజలి-సికింద్రాబాద్

సవీస్-వరంగల్ అశోక్-నిజామాబాద్ రాఘవమహల్-ఖమ్మం

——అడ్వాన్స్ బుకింగ్——

"సాగర్" "కమల్"లో రోజూ ఉ॥ 11గంటల నుండి మ॥ 1గంట వరకు పై తరగతికికలదు
"చిత్రాంజలి"లో ఆటల సమయాలలో కలదు.

ఆకాశవాణి

23-8-1972
బుధవారం

హైదరాబాద్-ఎ

405.4 M (740 kHz)

ప్రసారము 1

ఉ॥ 6-00 వందేమాతరం 6-02 ఆంగ్లములో వార్తలు 6-04 మంగళధ్వని, కార్యక్రమ వివరణ 6-10 తక్షిరంజని 6-40 సూక్తిముక్తావళి 6-45 వాద్యగోష్ఠి 6-55 పాడి-పంట 7-02 ఆంగ్లములో వార్తలు 7-04 కార్యక్రమ వివరణ 7-05 తెలుగులో వార్తలు 7-15 గానసుధ 8-00 హిందీలో వార్తలు 8-10ఆంగ్లంలో వార్తలు 8-20 ఎం. అంజని 9-00 ప్రసారసమాప్తి

ప్రసారము 2

మ॥ 12-05 ఎం. అంజని 12-20 హిందీ పాఠం 12-30 తెలుగులో వార్తలు 12-40 వార్తికుల కార్యక్రమము 1-10 చిత్రసీమ 1-30 మహాకావ్యం 1-59 వాతావరణ సూచన 2-00 ఆంగ్లములో వార్తలు 2-30 ప్రసార సమాప్తి

ప్రసారము 3

సా॥ 5-30 టి. రామానుజాచారి 5-55 సుఖసంసారం 6-00 ఆంగ్లములో వార్తలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 ఉర్దూలో వార్తలు 6-25 కార్యక్రమవిశేషాలు 6-30 గ్రామసీమలు 6-55 సేద్య సమాచారం 7-00 అనగ అనగ: కథానిక 7-05 తెలుగులో వార్తలు 7-15 ఇలా వాకిటి 7-30 చిత్రసీమ 7-45 పరలోకంలో పంచాయతీ నాటిక 8-15 ఆంధ్రకేసరి 8-45 వి.సరస్వతి: వీణ 8-45 హిందీలో వార్తలు (కథిత మాతమే) 9-00 ఆంగ్లములో వార్తలు 9-15 ఎస్ ఎస్.బాలసుబ్రహ్మణ్యశర్మ 10-30 వాతావరణ సూచన. ప్రసార సమాప్తి

హైదరాబాద్-బి

217.4 M (1380 kHz)

ప్రసారము 1

ఉ॥ 6-30 వందేమాతరం 6-40 ఈశ్వర అల్లా తేరేనామ్ 7-00 హిందీలో వార్తలు యువవాణి 7-02 కార్యక్రమావళి 7-05 హిందూస్తానీ సంగీతం 7-30చిత్రగీతి 8-10 కర్ణాటక సంగీతం 8-25 చిత్రసీమ 8-50 ఉర్దూలో వార్తలు 9-00 సిత్రగానే 9-30 ప్రసార సమాప్తి

ప్రసారము 2

మ॥ 2-00 శాస్త్రీయ సంగీత 2-10 హిందీలో వార్తలు 2-20 సిత్రగానే 2-30 శాస్త్రీయసంగీత 3-00 హిందీలో వార్తలు 3-02 ప్రసార సమాప్తి

ప్రసారము 3

సా॥ యువవాణి 5-30 హిందూస్తానీ సంగీతం 5-45 సిత్రగానే 6-05 హిందీలో వార్తలు 6-10 ఉర్దూలో కదంబ కార్యక్రమము 7-00 హిందీలో వార్తలు 7-02 కార్యక్రమావళి 7-50 మీరు చిదివారా? మీకు తెలుసునా? 8-00 హిందీలో వార్తలు 8-02 కార్యక్రమ వివరణ 8-05 కన్నడ కార్యక్రమము 8-45 హిందీలో వార్తలు 9-00 నైరంగ్ 9-15 ఉర్దూలో వార్తలు 9-30 సుబద్ధ సంగీత 9-45 నైరంగ్ (ఉర్దూలో కార్యక్రమం) 10-30 ప్రసార సమాప్తి.

లింగగూడెం సర్పంచ్‌పై దౌర్జన్యం

(ఆంధ్రభూమి విలేకరి)

కొత్తగూడెం, ఆగస్టు 21

కొత్తగూడెం పంచాయతీసమితికి చెందిన లింగగూడెం గ్రామసర్పంచ్ శ్రీ ఏటూరి రామకోటయ్యపై ఒక వర్గానికి చెందిన కొంతమంది దౌర్జన్యం జరిపినట్లు సమాచారం అందినది.

శ్రీ రామకోటయ్య, కొత్తగూడెం పట్టణానికి సమితి కార్యాలయంలో పనిమీదవచ్చి తిరిగి బస్సులోవెళుతుండగా, ఎర్రగుంటస్టేజి వద్ద ఆయనను బస్సులోనుండిలాగి కొట్టినట్లుగా తెలుపుతున్నారు.

దౌర్జన్యసంఘటన సమాచారం తెలియగానే శాసనసభ్యులు శ్రీ చేకూరి కాశయ్య, కొత్తగూడెం సమితి అధ్యక్షులు శ్రీ అన్న సముద్రం సీతారామారావు లింగగూడెంవెళి శ్రీ రామకోటయ్యను పరామర్శించారు.

కామ్ ఇటీవల సమితి ఎన్నికలో ఓడిపోయామనే నిరాశా, నిస్పృహలతోను, అక్కసుతోను దౌర్జన్యసంఘటనలకు, పత్యర్థివర్గంవారు భూమికోవడం సహింపరాదని సమితి అధ్యక్షులు శ్రీ పి. సీతారామారావు అన్నారు.